నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం | 22 డిసెంబర్ 2024 | www.navatelangana.com

కొంతాన్ పల్లి పాఠశాల హెచ్‌ఎంను తొలగించండి

- పాఠశాల ఎదుట విద్యార్థుల ఆందోళన
- డిప్యూటేషన్‌పై వెళ్లిన తెలుగు టీచర్ కావాలని డిమాండ్



నవతెలంగాణ-శివ్వంపేట

ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులను బూతు మాటలు తిడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని వెంటనే తొలగించాలని పాఠశాల ఎదుట విద్యార్థులు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని కొంతాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చోటు చేసుకుంది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం పాఠశాల హెచ్‌ఎం సునంద మమ్మల్ని ఒరేయ్ ముండా కొడకా, ఆడపిల్లలను కావురమా, బలుపా, వేస్ట్ దాన అంటూ బూతుమాటలు తిడుతోందని, మాకు ఎంతో మంచిగా పాఠాలను బోధించిన తెలుగు ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్‌ను కూడ హెచ్‌ఎం ఇష్టంవచ్చినట్లు తిడుతోందని, ఇలాంటి హెచ్‌ఎం మాకొద్దని నినాదాలు చేస్తూ విద్యార్థులు పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. డిప్యూటేషన్‌పై బదిలీ చేసిన తెలుగు ఉపాధ్యాయుడిని వెనక్కి రప్పించాలని, ఆ సార్ మాకు కావాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న స్కావేంజర్స్ కూడ సరిగా పనిచేయడం లేదని, మరుగుదొడ్లు మేమే కడుగుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఎదుట విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న ఎంఈఓ బుచ్చనాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి పాఠశాలకు చేరుకుని విద్యార్థులకు నచ్చజెప్పినా వినకుండా మొండికేయడంతో, హెచ్‌ఎంపై తప్పకుండ చర్యలు తీసుకుంటామని, తెలుగు ఉపాధ్యాయుడిని నియమిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు. విద్యా బుద్ధులు నేర్పాల్సిన హెచ్‌ఎం విద్యార్థుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తుండంతో గ్రామస్తులు కూడ మండిపడుతున్నారు.

న్యూఇయర్ సెలబ్రేషన్సే లక్ష్యంగా డ్రగ్స్ విక్రయాలు

- నైజీరియన్ల నుంచి నగరానికి డ్రగ్స్‌ను తరలిస్తున్న ముఠా గుట్టురట్టు
- సుమారు కోటి విలువగల 1కేజీ డ్రగ్స్, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం
- ఇద్దరి నిందితుల అరెస్టు
- మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, నార్కోటిక్స్ ఎస్పీ సాయి చైతన్య



నవతెలంగాణ-పటాన్‌చెరు

న్యూఇయర్ సెలబ్రేషన్సే లక్ష్యంగా హైదరాబాద్ నగరానికి డ్రగ్స్ తరలిస్తున్న ముఠాను నార్కోటిక్స్, సంగారెడ్డి పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకు న్నారు. దాదాపు కోటి రూపాయల విలువైన యండియంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో శనివారం నార్కోటిక్స్ ఎస్పీ సాయి చైతన్య, జిల్లా ఎస్పీ రూపేష్‌లు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయంలో స్థానిక పోలీసులకు, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు అందిన విశ్వసనీయ సమా చారం మేరకు పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ జాతీయ రహదారి పక్కన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారిం చారు. మహారాష్ట్ర ముంబైకి చెందిన అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దూబె ఇద్దరు వ్యక్తులు నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్‌లోని కస్టమర్లకు విక్రయించేందుకు హైదరాబాద్‌కు చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి కోసం వెయ్యి గ్రాముల నిషేధిత (ఎండీ ఎంఏ)డ్రగ్స్‌ను తీసుకొని వచ్చిన ట్లు తెలిపారు. దీనిని ఢిల్లీలో ఉంటున్న జెమ్మీ, జిన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. వారితో పాటు ముంబైకి చెందిన రయిజ్ ఖాన్ అనే వ్యక్తి కూడా ఇదే విధంగా నిషేధిత డ్రగ్‌ను తెచ్చి అమ్ముతుంటాడని విచారణలో వెల్లడయింది. వీరి వద్ద నుంచి (1000 గ్రాముల నిషేధిత ఎండిఎంఏ) డ్రగ్స్ సుమారు కోటి రూపాయల విలువ ఉంటుందన్నారు. 4 సెల్ ఫోనులు స్వాధీనం చేసుకున్నారు. మాదరక ద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నట్లు, డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చడంలో భాగంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నట్లు వారు వెల్లడించారు. పరిసర ప్రాంతాల్లో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా నార్కోటిక్ బ్రాంచ్ నెంబర్: 8712656777 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అంది ంచిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీవంతు పాత్ర ఉండాలని ఎస్పీజిల్లా ప్రజలకు సూచించారు. విలేకర్ల సమావేశంలో నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ సీతారాం, డీఎస్పీలు రవీందర్ రెడ్డి, శ్రీధర్, సిఐలు వినాయక్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

25న ఉపరాష్ట్రపతి పర్యటన సక్సెస్ చేయాలి

అధికారులు సమన్వయంతో పనిచేయాలి
సీఎస్ శాంతి కుమారి



నవతెలంగాణ-మెదక్

కౌడిపల్లి మండలం తునికిలో కృషి విజ్ఞాన కేంద్రంలో ఈనెల 25వ తేదీన జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి హాజరవుతారని, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డితో మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనలో ఏలాంటి లోటుపాట్లు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన మధ్యాహ్నం 2:15 నుంచి 4:15 వరకు రెండు గంటల పాటు మెదక్ జిల్లాలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి పోలీసు, వైద్య, ఆర్ అండ్ బి, ఇతర శాఖల సమన్వయంతో పని చేస్తమని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, డయాస్‌ను అలంకరిస్తామన్నమని, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతారని, అత్యవసర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ సి స్ శాంతి కుమారికి వివరించారు. జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీఎస్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఖేడ్ వీవోఏల డివిజన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ ఐబిలో సీఐటీయూ సదస్సును శనివారం నిర్వహించి.. వీవోఏల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ ఆధ్వర్యంలో నూతన డివిజన్ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యేసు, కార్యదర్శిగా సావిత్రి, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాములు, కోశాధికారిగా నాగరాజులు ఎన్నుక య్యారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలపై సీఐటీయూ యూనియన్ అనేక ఉద్యమాలు చేస్తున్నదన్నారు. తమకు బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర, జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

నేడు గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ రాక

- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ - కొల్చారం

కొల్చారం మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఆదివారం గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ సందర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో గవర్నర్ మాట్లాడనున్నారని తెలిపారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన దృష్ట్యా విద్యాలయం లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విద్యాలయంలో వంట గది, భోజనశాల, గ్రంథాలయం , డయస్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు


గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

నవ తెలంగాణ-మెదక్



గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్‌లు శనివారం పరిశీలించారు. శనివారం కొల్చారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ఏడుపాయలతో పాటు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చిల గవర్నర్ పర్యటన సజావుగా సాగాలన్నారు. ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, మెదక్ పట్టణ సిఐ నాగరాజు, ఎస్ఐ అమర్ కొల్చారం ఎస్ఐ గౌస్, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి



నవతెలంగాణ -చిన్న శంకరంపేట



చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన చెన్నాయిపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నాయిపల్లి గ్రామానికీ చెందిన గంగక్కోల్ల గురుపాదం వయస్సు 30 సంవత్సరాలు ఇతనికి ముగ్గురు కుమారులు కలరు. శుక్రవారం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీళ్లలో మునిగి చనిపోయాడు మృతుని. భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



నవతెలంగాణ-శివ్వంపేట : ఇంటినుండి కంపెనీక ని బయలుదేరిన వ్యక్తి ఇంటికి రాకుండా అదృశ్యమైన సంఘటన మండలంలోని దొంతి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మునిగే దినేష్ రెడ్డి (25) మేడ్చల్ మండలం కండ్లకోయలోని ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ రోజు ఇంటి నుంచి రాకపోకలు సాగించేవాడు. ఈనెల 19న కంపెనీకి పనికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయలుదేరి వెళ్లిన దినేష్ రెడ్డి రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు అతని ఆచూకీ కోసం బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద వెతికినా ఫలితం లేకపోయింది. దినేష్ రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం

నవతెలంగాణ-హవెలిఘనపూర్ : ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం అయిన ఘటన శనివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని మద్దుల్వాయి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గజ్జెల యేసు నివాసముంటున్న పూరిగుడిసె కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగిందని తెలిపారు.బాధితుని ఇంట్లో 35 వేల నగదు నిత్యవసర వస్తువులు,టీవీ,పూర్తిగా బూడిద అయ్యాయని కన్నీరు మున్నీరయ్యారు. గ్రామ మాజీ సర్పంచ్ కిరణ్ గౌడ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాధితుడు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు.

హక్కులపై ప్రభుత్వాల దాడిని ఐక్యంగా ప్రతిఘటించాలి

కార్మిక, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఎర్రజెండా అండా
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్
మసభలను జయప్రదం చేయాలని పిలుపు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కార్మిక, ఉద్యోగుల హక్కులపై ప్రభుత్వాల దాడిని ఐక్యంగా ప్రతిఘటించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల సందర్భంగా నారాయణఖేడ్‌లో 'ప్రభుత్వాల విధానాలు-కార్మిక ఉద్యోగుల పై ప్రభావం' అనే అంశంపై శనివారం సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కార్మిక, ఉద్యోగ, రైతాంగ సమస్యల పరిష్కారానికి జరుగుతున్న పోరాటాలకు, ఉద్యమాలకు సీపీఐ(ఎం) ఎర్రజెండా ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్మిక, ఉద్యోగుల హక్కులపై కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం తీవ్రమైన దాడి చేస్తున్నదని ఆరోపించారు. కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్‌లను తెచ్చి.. యూని యన్ పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును లేకుండా చేస్తున్నదన్నారు. పనిగంటలను పెంచి కార్మికుల రక్తంను పీల్చి పిప్పి చేయాలని చూస్తున్నదన్నారు. కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, పర్మినెంట్ ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా లేక మునిసిపల్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మిక, ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని వాటి నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిలిచి పోరాడేది సీపీఐ(ఎం) ఎర్రజెండానే అన్నారు. మహాసభలకు ఆర్థికంగా, హార్థికంగా సహకరించాలని కోరారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో సీపీఐ(ఎం) పని చేస్తున్నదన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుటామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి ఎస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు సతీష్, నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థులు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త పడాలని, సెల్ ఫోన్‌లను పక్కన పెట్టి క్రీడలు, చదువులపై శ్రద్ధను పెట్టాలని పటాన్‌చెరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వినాయక్ రెడ్డి అన్నారు. మండలంలోని లక్డారం గ్రామంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంఎస్ఎస్ఎల్ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యూనివర్సిటీ విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వెచ్చించి గ్రామంలో గత వారం రోజులుగా చేసిన సామాజిక సేవను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. శైలజా శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న వయస్సు నుండే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజంలో అభివృద్ధిని అనేక మార్పులను తీసుకురావడం సాధ్యమవుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం వారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఊర్లో అనేక కార్యక్రమాలను చేపట్టి.. ఆలయ కళ్యాణోత్సవంలో పాల్గొని సహాయ సహకారాలను అందించినందుకు ఎన్ఎంఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి కృష్ణయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భీంసింగ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి కృష్ణయ్య మాట్లాడుతూ.. వారం రోజులుగా గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఆశ్రయ మిచ్చి ఏర్పాట్లు కల్పించినందుకు శైలజ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జనం కోసం మనం ఫౌండేషన్ నిర్వాహకులు హరికృష్ణ, శశికళ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ క్యాంప్‌నకు పటాన్‌చెరు అమేద హాస్పిటల్ వాళ్ళతో శ్రీ రాజమాత ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కుమార్, ఫౌండేషన్ నిర్వాహకులు విశ్వనాథ్ సహకారంతో మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడానికి వీలైందన్నారు. అదేవిధంగా ఎన్ఎస్-ఎస్ కార్యకర్తలు స్కూల్లోని విద్యార్థులతో కల్చరల్ ఆక్టివిటీస్ కాంపిటీషన్స్ నిర్వహించి వాళ్ళందరినీ భవిష్యత్తులో మంచి చదువులు చదువుకునేటట్టుగా ప్రోత్సహించినందుకు ఎన్ఎస్ఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు, గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించి గ్రామానికి గుర్తింపును తీసుకు వచ్చిన ఐదుగురు విద్యార్థులు, కోచులకు ఎన్ఎస్ఎస్ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎల్లారంలో సీపీఐ(ఎం) ఉచిత మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-సదాశివపేట

సీపీఐ(ఎం) పార్టీ మహాసభల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని సన్‌రైజ్ హాస్పిటల్ సహకారంతో ఎల్లారం గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ.. మహాసభల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో కార్మిక, కర్షక, రైతు సమస్యలపై ఇప్పటికే సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేసిందన్నారు. సింగూరు జలాలు జిల్లా ప్రజలకు సాగు, తాగుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓ పక్క పోరాటాలు నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాల్లో కూడా సీపీఐ(ఎం) ముందంజలో ఉందన్నారు. కరోనా సమయంలో ప్రజలకు నిత్యవసర సరుకులు అందించి అండగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమం నిర్వహించిన సన్‌రైజ్ హాస్పిటల్స్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నాయకులు నీలం మల్లేశం ,బసప్ప, బాలయ్య బసవరాజు, మోహన్. సన్‌రైజ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



'బొల్లారంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం, మీరేమి అభివృద్ధి పనులు చేశారో చెప్పాలి' అని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హరితహారం పేరుతో మొక్కలు నాటామని చెప్పిపారని.. నేడు ఆ చెట్లు ఎక్కడ ఉన్నాయో చెప్పాలన్నారు. మన్నె సాలెమ్మ సర్పంచ్‌గా ఉన్న సమయంలో అభివృద్ధి పేరుతో ముప్పై అయిదు లక్షల రూపాయలు కుడికుంటలో కలిపారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంత మందికి రేషన్ కార్డులు ఇచ్చారు? ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అయిదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ వరకు ఉచిత కరెంటు ఇస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్న దన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అభివృద్ధి పనులు ప్రజలు సమక్షంలో తేల్చుదామని.. మీరు మీ కౌన్సిలర్లతో మేం మా కౌన్సిలర్లతో ఆదివారం ఉదయం పది గంటలకు పాత మున్సిపల్ కార్యాలయంలో వస్తామని.. మీరు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు చంద్రయ్య, వారాల గోపాలమ్మ, నర్సింహా రాజు,యువ నాయకుడు ప్రవీణ్ రెడ్డి, అబ్దుల్ బషీర్, మాజీ వార్డు భాస్కర్, చక్రపాణి, దవులూరి శేఖర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలని జాతీయ ప్రధాన కార్యదర్శి శివ మాదిగ అన్నారు. అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జహీరాబాద్ నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. మంత్రివర్గ పునర్వ్య వస్థీకరణలో మాదిగలకు అదనంగా రెండు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. వర్గీకరణ చేయకపోవడంతో మాదిగ.. మాదిగ ఉపకులాలు విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. జనవరి 27లోపు ఎస్సీ వర్గీకరణ మీద ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకోకపోతే.. 1000 గొంతులు లక్ష డప్పులతో ట్యాంక్‌బండ్ మీద మాదిగల కవాతు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుచ్చంద్ర, పెద్ద గీత మాదిగ రాష్ట్ర మహిళా నాయకురాలు, కవిత మాదిగ మహిళా అధ్యక్షులు, పల్లవి మహాజన జిల్లా అధ్యక్షులు మహాజన సోషలిస్ట్ పార్టీ, ఉల్లాస్, రవికుమార్, మహేష్, మైకెల్, జైరాజ్, బబ్లు, మనోజ్, చింటు, సంజీవ్, సుదీష్, సుకుమార్, స్వరాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్ పాఠశాలలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యం' కార్యక్రమం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యం' అనే అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. 2015లో ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలన్నీ స్థిరమైన అభివృద్ధి కోసం పేదరికం నిర్మూలించడం, అసమానతలు తగ్గించడం, పర్యావరణాన్ని రక్షించడం లక్ష్యంగా పెట్టుకుని 2030 నాటికి వాటిని సాధించడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయన్నారు. మన వంతు ప్రయత్నంగా భావించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల చైర్మెన్ ఆంథోనీ రెడ్డి విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ఈ లక్ష్యాల సాధనలో ప్రతీ ఒక్కరి పాత్ర ఉందని, అందుకోసం మనం విద్యార్థులను ప్రోత్సహించాలని, అప్పుడే పిల్లల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈదర ఇన్నారెడ్డి మాట్లాడుతూ.. 'ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకుంటూ దేశ అభివృద్ధి కోసం ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లలు చేసిన చక్కని ప్రాజెక్టులను, సాంస్కృతిక కార్యక్రమాలను చూసి హర్షధ్వానాలతో అభినందించారు. తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృషి, ప్రోత్సాహం అనిర్వచనీయం. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ రవి కుమార్ రెడ్డి , లీడ్ అకాడమీ ఎక్సలెంట్ మేనేజర్ వరలక్ష్మి , సందీప్, ముని, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షాను పదవి నుంచి తొలగించే వరకు పోరాడుతాం



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర మంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించ వరకు పోరాటాలు ఆపబోమని ప్రజాసంఘాల నాయకులు స్పష్టం చేశారు. సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఆ స్టడీ సర్కిల్ డైరెక్టర్ న్యాయవాది రామారావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి దేశ హోం శాఖ మంత్రిగా పనిచేస్తున్న అమిత్ షా.. నిండు రాజ్యసభలో మహనీయులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైచేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. బీజేపీ మొదటి నుండి బయట అంబేద్కర్‌కి నివాళులు అర్పిస్తూనే అంబేద్కర్ వాదాన్ని భారత రాజ్యాంగాన్ని లేకుండా చేయాలని ప్రయత్నం చేస్తు న్నదన్నారు. రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకురావాలని చూస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ వాళ్ల కుట్రలను సాగనివ్వమన్నారు. తక్షణమే అమిత్ షాను హోం మంత్రి పదవి నుంచి తొలగించాలని.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించి నందుకు అమిత్ షా దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సామాజిక ప్రజా ఉద్యమ నాయకులు బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్, ఎంబిటి నాయకులు అన్వర్, న్యాయవాది లక్ష్మి, ఆల్ ఇండి యా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి. అశోక్, సీనియర్ దళిత నాయకులు నాగయ్య, గిరిజన సంఘం నాయకులు జైపాల్ నాయక్, రాజేందర్ నాయక్, ప్రవీణ్, బస్వరా జ్, బాల్రాజ్, ఉదయ్, యాదగిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరణ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికలను మండల వనరుల కేంద్రం నారాయణఖేడ్ ఆవరణలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కంబపురం అశోక్ మాట్లాడుతూ.. డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో ఈ మహాసభలు జరుగుతున్నాయని.. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామన్నారు. ఈ మహాసభలకు మొదటిరోజు 28వ తేదీన ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి పూర్వ సంపా దకులు డాక్టర్ కే.శ్రీనివాస్, కుమారి అయిషీ ఘోష్‌లు వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారన్నారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్ జిల్లా కార్యదర్శులు యేశప్ప, నరేష్,నర్సయ్య, హరిసింఘ్ మండ లాల బాధ్యులు జ్యోతి లింగం, శ్రీ రామ్ నాయక్, హను మన్లు, మహేష్, రవికుమార్, దేవిసింఘ్ , రవిందర్ శివకు మార్, ఆయాజ్ అలీ, శివానాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణంలోని సాయి బాబా ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరయ్యారు. ముందుగా నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, వివిధ మండలాల ఎంఆర్ఓలు ఉన్నతాధికారులు సామెల్, అమృత్, దేవదాస్, వివిధ గ్రామాల పాస్టర్‌లు, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, తోహెర్ మండల అధ్యక్షులు, పండరి రెడ్డి,ముంతాజ్ సెట్,అర్జున్, మాజీ ఎంపీటీసీ లు శంకర్ ముదిరాజ్,నెహ్రూ నాయక్,కిషన్ నాయక్, కశయ్య, బండారి సాయిలు, జైరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బుదేరా గురుకులానికి స్వర్ణ, రజత పతకాల పంట

నవతెలంగాణ-మునిపల్లి



ఈనెల 16 నుంచి 21 వరకు సంగారెడ్డిలోని డా.బి.ఆర్. అంబేడ్కర్ స్టేడియం వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం క్యాంప్ క్రీడా పోటీల్లో బుదేర చౌరస్తలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు స్వర్ణ, రజత పతకాల పంట పండించారు. వరుసగా ప్రభావతి-కబడ్డీ, జెరుష- అథ్లెటిక్స్ 100మీ, 4x400మీ., సౌజన్య- అథ్లెటిక్స్ 400మీ., 100 మీ.హర్డిల్స్, 400 మీ. హర్డిల్స్, 4x400మీ.రిలే, శారద- హ్యాండ్ బాల్, రాధిక - హ్యాండ్ బాల్, రూప - హ్యాండ్ బాల్, లక్ష్మి-హ్యాండ్ బాల్, కల్పన - హ్యాండ్ బాల్ లో అందరూ స్వర్ణ పతకాలు, సంధ్య - అథ్లెటిక్స్ 400 మీటర్లలో రజత పతకం సాధించారు. తమిళనాడులో డిసెంబర్ 24 నుంచి 27 వరకు తమిళనాడులో జరగబోతున్న 46వ జూనియర్ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్‌కు బి.కల్పన ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.జి.రమాదేవి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా.బి.మాధవి,వైస్ ప్రిన్సిపాల్ డా.జి.శైలజ, కళాశాల బృందం విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని గొర్రెకల్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో శశి ప్రభ శనివారం పరిశీలించారు గ్రామంలోని ప్రతి ఇల్లును కూలంకషంగా పరిశీలిస్తూ.. ఇంటి పనులను, ఇంటి ఫోటోలను, కుటుంబ యజమానితో పాటు ఆన్లైన్ డాటా నమోదు చేయాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. ఈ సర్వేలో ఆమె వెంట గ్రామ కార్యదర్శితో పాటు కంప్యూటర్ ఆపరేటర్ ఉన్నారు.



మనూర్ : నాగల్గిద్దా మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడిఓ మహేష్‌రావు పరిశీలించారు. మోర్గి, షాపూర్, కరసగుత్తి తదితర గ్రామాల్లో సర్వే కొనసాగింది. కాగా అర్హత ఉన్న నిరుపేదలందరి వివరాలు నమోదు చేయాలని ఎంపీడీఓసూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్కే ఫౌండేషన్ ఉచిత ఆన్‌లైన్ సేవలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కాజిపల్లి గ్రామంలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సిటిజన్-ఉచిత ఆన్ లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ దండే రమాకాంత్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధార్ కార్డులు, పాన్‌కార్డులు, ఓటరు ఐడి, ఆరోగ్య బీమా,లేబర్ ప్రమాద బీమా, రేషన్ కార్డులు తదితర సేవలకు సంబంధించి ఉచిత ఆన్లైన్ సర్వీస్ సపోర్ట్ కార్యక్రమాల విస్తరణలో భాగంగా డిసెంబరు 22, 23వ తేదీల్లో ఖాజీపల్లిబస్టాప్ వద్ద ఉదయం 10నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు.



సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో గల 9వ వార్డు కేబీఆర్ కాలనిలో మున్సిపాల్టీ నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను రోజా బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డిలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. నాణ్యత విషయంలో ఏ మాత్రం తగ్గకుండా రోడ్డు నిర్మించాలని అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ వి.బీరప్ప యాదవ్, ఏఈ కిష్టయ్య, కాలనీవాసులు జనార్దన్, రవి మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



సాయి హై స్కూల్లో సైన్స్ ఫెయిర్

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ పట్టణ పరిధిలోని సాయి హై స్కూల్ పాఠశాల యాజమాన్యం శనివారం సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు జీవన శ్రేణులు.. జీవజాలం ఎలా పుడుతుంది, అది ఎలా ఎదుగ ుతుంది చూపించే ప్రతిమ తయారు చేశారు. ప్రకృతిలోని- వృక్షాలు మృగాలు, జీవనములు అన్ని ఒక సమన్వయంతో కలిసి ఉంటాయి, విద్యార్థులు కాలుష్యాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించే సాంకేతికతను గుర్తించి ఒక విజ్ఞాన ప్రదర్శన చేశారు. దానిలో బాగా వారు సైక్లింగ్ మరియు పునర్వినియోగం సాంకేతి కథలను చూపించారు. రెస్పిరేటరీ సిస్టం దాని అర్థం లంగ్స్ డ్రస్సు వంటి పదార్థాలు స్మోకింగ్ గుట్కా సాగరు అలాంటి చెడు పదార్థాలు చెడు వస్తువులు తీసుకుంటే లంగ్స్ మనం ప్రమాదంలో పడటం అని విద్యార్థులు -రూపకల్పించిన మోడల్స్- అందరిని అలరించాయి. సాయి హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. యూకేజీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు సైన్స్ ఫెయిర్లో పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ విద్యారంగంలో ముందు వరుసలో ఉండి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అక్రమాలకు పాల్పడుతున్నారని కార్యదర్శి పై ఫిర్యాదు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామపంచాయతీ కార్యదర్శి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ శనివారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామస్తులు యువజనులు ప్రత్యేకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీవో సూపరింటెండెంట్ రఘుకు శనివారం వినతి పత్రం అందజేశారు. గుట్టు చప్పుడు కాకుండా గ్రామ కార్యదర్శి అక్రమాలకు పాల్పడుతూ ఎన్‌ఓసీలు ఇస్తున్నారంటూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి సరిగా రాకపోవడం సమయపాలన పాటించకపోవడం క్రషర్ యాజమాన్యాలతో, బ్యాటరీ రీసైక్లింగ్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారాలు జరపడంలో మతలబేమిటని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడుతున్న కార్యదర్శి పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆది రామకృష్ణ, జింక గణేష్, రవీందర్, రైతులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక కోలాహలం



- మూడ్రోజుల నృత్య. సంగీత ప్రదర్శనలకు విశేష ఆదరణ

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో మూడ్రోజుల పాటు(డిసెంబర్ 18 నుంచి 20 వరకు) సాగిన సాంస్కృతిక కోలాహలం అసాధారణ కళాకారులు, మంత్రవ ముగ్ధులను చేసే ప్రదర్శనలు, ఉత్సాహభరితమైన ప్రేక్షకులను ఒకచోట చేర్చింది. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని లలిత, ప్రదర్శన కళల (ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవం ఆహూతులను విస్మయగొల్పడమే కాకుండా, కరతాళ ధ్వనులతో సభా ప్రాంగణం మార్మోగిపోయేలా చేసింది. మరో లోకంలోకి వెళ్లొచ్చిన అద్వితీయ అనుభూతి కలిగిందని, చెప్పడానికి మాటలు రావడం లేదనే వీక్షకుల స్పందనే, ఈ కార్యక్రమం విజయవంతానికి నిదర్శనం. ప్రముఖ గాయని శివాని మనోహరమైన కర్ణాటక సంగీత కచేరీతో శ్రీకారం చుట్టుకున్న ఈ ఉత్సవం, చంద్ర కాంత్ మృదంగం, వాసు వయోలిన్ సహకారం మరింత జనాదరణకు దోహదపడింది. శాస్త్రీయ కృతిల యొక్క ఆహ్లాదకరమైన సమ్మేళనం ప్రేక్షకులను ఆకర్షించింది. శివాని శ్రావ్య స్వరం ప్రేక్షకుల మదిని దోచి, ఉత్సవ స్థాయిని పెంచి ంది. ఆ తరువాత, అక్షయ జనార్ధన్ భరతనాట్య ప్రదర్శన ఉద్రూతలూగించింది. అలరిప్పు, తోడి పదవర్ణం, సఖి హే అష్టపదిలో తన మనోహరమైన ప్రదర్శన తో అక్షయ ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్ ప్రారంభించారు.

ఇక రెండో రోజు ప్రదర్శనలు ఆహూతుల హృదయాలను రసడోలికల్లో ముంచెత్తి, ఓ అనిర్వచనీయమైన అనుభూతికి లోను చేశాయి. డాక్టర్ మైథిలి సుశీల్ మరాట్ మోహినియాట్టంలోని ఘట్టాలైన యమునా ష్టకం, హరివ రాసనం, హిందీ గజల్ ప్రేక్షకులను భావోద్వే గానికి లోనుచేసి, మంత్రముగ్ధులను చేశాయి. దీని తరువా త, సరస్వతీ స్తుతి, తరంగం, హారతితో కూడిన డాక్టర్ వై. లలిత సింధూరి కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యం తం అలరించింది. ఆమె డైనమిక్ వ్యక్తీకరణలు, శక్తివం తమైన ఫుట్ వర్క్ ప్రేక్షకులను విస్మయానికి గురిచేసి, కరతాళ ధ్వనులు మిన్నంటాయి. వీటన్నింటికీ తలమాని కంగా నిలిచిన, డాక్టర్ అన్వేష మహంత మరుపురాని సత్త్రియ ప్రదర్శనతో ఈ మూడ్రోజుల ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. డాక్టర్ మహంత తన నాటకీయ కథనం, నృత్య అభిన య సమ్మేళనంతో సత్యభామ, కృష్ణుని కథలను విశేషమైన గాంభీర్యంతో ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. దీనిని తిల కించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, తన అభిమా నాన్ని వ్యక్తం చేస్తూ, కళాకారుడి ప్రమేయం తనను ఎంతగానో కదిలించిందని, ఆ ప్రదర్శన తనను మరో ప్రపంచానికి తీసుకెళ్లిందని వ్యాఖ్యానించారు. ఈ ఉత్సవాన్ని లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై.లలిత సింధూరి ఆలోచనా త్మకంగా నిర్వహిం చారు. దీనికి అదే విభాగం అధ్యాపకులు వైష్ణవి, డాక్టర్ మైథిలి, అంజు అరవింద్ సహకారం అందించారు. గీతం ఫెస్టివల్ ఆఫ్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ దేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పడమే గాక, ఇలాంటి మరో కార్యక్రమం కో సం ప్రేక్షకులు ఎదురుచూసేలా చేసిందనడంలో అతిశయోక్తి లేదు.



రూ.11లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-చౌటకూర్

పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ ఆవరణలో రూ.11 లక్షలతో సీసీరోడ్డు పనులను వీఆర్ఏఈ శశి కుమార్ వనివారం ప్రారంభించారు. హాస్టల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు, ఎలాంటి క్రిమి సంహారక, విషవాయువులు రాకుండా హాస్టల్ ఆవరణ మొత్తం సీసీ రోడ్డును ఏర్పాటు చేశారు. సీసీ రోడ్డు మంజూరు చేసినందుకు వసతి గృహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవచూపి హాస్టల్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా ప్రతీ వసతి గృహాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను కోరారు. ఎలాంటి నాసిరకం రోడ్డు వేయకుండా పుల్కల్ పీఆర్ఏఈ శశికుమార్ దగ్గరుండి పనులు చేపడుతున్నారు.

పరేడ్ గ్రౌండ్స్‌లో ధ్యాన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని పరేడ్ గ్రౌండ్ లో అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ధ్యానం వల్ల మానసికంగా ఒత్తిడిని అధిగమించవచ్చునని, ప్రతి రోజు ధ్యానం చేస్తూ శ్వాస మీద ధ్యాస ఉంచడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేయవచ్చు అన్నారు. ప్రొబేషనరీ సివిల్, ఎ.ఆర్ కానిస్టేబుల్స్ కు వీక్లీ పరేడ్‌తో పాటు వివిధ సెక్షన్ డ్యూటీలు, వర్టికల్ విభాగం క్రైమ్ ఇన్వెస్టిగేషన్ పై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం అని, శారీర కంగా, మానసికంగా ఫిట్‌గా ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితులలోనైనా విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలమన్నారు. ప్రతీరోజు వ్యాయామం చేస్తూ ఫిజికల్ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు. ఒక్కొక్క ప్లటూన్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. సిబ్బంది డ్రెస్సింగ్/ టర్న్‌ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ నీట్ డ్రెస్సింగ్/ టర్న్ అవుట్ మెయింటెన్ చేయాలన్నారు. 10 వారాల శిక్షణలో భాగంగా అన్ని రకాల విధులను గురించి ట్రయిన్ చేయడం జరుగుతుందని వీక్లీ ప్రతిపాదికన నిర్వహిస్తున్న ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో పోలీస్ శాఖ పని తీరు, వివిధ సెక్షన్స్, వర్టికల్స్ నూతన చట్టాల గురించి వివరించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరు అన్ని విభాగాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రోజు నిర్వహించే విధులను డైరీలో రాయాలని సూచించారు. అన్ని రకాల విధుల గురించి అవగాహన కలిగి ఎలాంటి విధులనైనా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు చిత్రబాల, మనోజ్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఆర్‌ఐలు రామరావు, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, జిల్లా ఇన్‌స్పెక్టర్స్, సబ్ ఇన్‌స్పెక్టర్స్, ప్లటూన్ ఇంచార్జ్‌లు, ఐటి సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజన శీలురు

నవతెలంగాణ-జిన్నారం

విద్యార్థులు సృజన శీలురు అని జిన్నారం గిరిజన గురుకుల ప్రిన్సిపల్ వెంకట్ నారాయణ అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో గల జిన్నారం గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాల ప్రాంగణంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని శనివారం విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉత్తమ అలవాట్లపై అవగాహన కల్పించారు. ప్రత్యేక ధ్యాన కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించారు. దాదాపు 470 పైగా విద్యార్థులు ప్రత్యేక ధ్యానంలో మెలుకువలు



నేర్చుకోవడంతోపాటు రోజువారీగా 10 నిమిషాల ధ్యానం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియార్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీను సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అమిత్ షా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



పార్లమెంట్‌లో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా క్షమాపణలు చెప్పాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఐబీ నుంచి పాత బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహిం చారు. పాత బస్టాండు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ మనిషి శాంతితో, సుఖశాంతులతో ఉన్నారంటే అది డా.బీఆర్. అంబేద్కర్ చలువే అన్నారు. రాజ్యాంగం వల్లే దేశం సుఖశాంతులతో ఉండడం సాధ్యమైందన్నారు. పార్లమెంట్‌లో స్పీకర్ సాక్షిగా అంబేద్కర్‌ను హోంమంత్రి అమిత్ షా కించపరిచారన్నారు. రాహుల్ గాంధీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని పార్లమెంట్‌లో ప్రశ్నించారు. కానీ ఇప్పటి వరకు క్షమాపణ చెప్పలేదన్నారు. పార్లమెంట్ బీజేపీ ఎంపీలు రాహుల్ గాంధీని అడ్డుకున్నారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా అంబేద్కర్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలని, క్షమాపణ చెప్పే వరకు వివిధ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మెన్ తోపాజీ అనంత కిషన్, సీడీసీ చైర్మెన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రామచందర్, ఆత్మ కమిటీ చైర్మెన్ వై. ప్రభు, కూన సంతోష్, ప్రవీణ్, జార్జ్, మునుపల్లి సత్యనారాయణ, సంజీవ్, మేకల అరుణ్, కసిని విక్రాంత్, కసిని రాజు, ఆరిఫ్, తహర్ పాషా,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



జీపీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్‌కి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. మూడు నుంచి ఏడు నెలల వరకు జీతాలు పెండింగ్ ఉండడంతో పంచాయతీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే మున్సిపాల్ జీపీ వర్గాలకు పెరిగిన ధరలకు అనుకూలంగా రూ.26వేల వేతనం పెంచాలని, ప్రమాద బీమా కల్పించాలని, రిటర్మెంట్ తర్వాత కార్మికులకు రూ.40 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ అందించాల న్నారు. కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని.. గతంలో కార్మిక ులకు పెంచిన వేయి రూపాయలు జనవరి నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీపీ, మున్సిపల్ కార్మికుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాలన్నారు. గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. హామీలు నెరవేర్చకుంటే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెపామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సతీష్, మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు శకుంతల కుమార్, సిద్ధమ్మ రాజు, నాగన్న, సుధాకర్, ఏసు, సుశీల, మరియమ, బేబీ, సాయమ్మ, కల్హేరు మండల అధ్యక్షుడు సాయిలు, సింగపూర్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నవతెలంగాణ-జహీరాబాద్

గణితం ప్రాధాన్యతను ప్రజలకు తెలియపరిచేందుకు రామానుజన్ చేసిన కృషి ఫలితంగానే నేడు సమాజంలో ఎంతోమంది శాస్త్రవేత్తలుగా, మేధావులుగా ఉన్నారని కృష్ణవేణి పాఠశాలల చైర్మెన్ వేది అశోక్ రెడ్డి అన్నారు. పట్టణ పరిధి అల్లిపూర్ లోని శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయం తిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత క్విజ్‌లు, పజిల్‌లు, ప్రదర్శనలు, సెమినార్‌లు, వర్క్‌షాప్‌లలో చేపట్టగా..విద్యార్థులు ఉపాధ్యా యులు ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు. పిల్లలకు గణితంపై ఆసక్తిని కలిగించేలా ప్రోత్సహించడం, సబ్జెక్ట్ నేర్చుకోవడం ఆనందదాయకంగా మార్చడం ఈ కార్యక్రమాల యొక్క ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దినేష్ ,వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కానుకుంటలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఉపధ్యాయురాలు నీరజ మాట్లాడు తూ.. రామానుజం జీవితాన్నిఆదర్శంగా తీసుకుని గణిత ం ను ఇష్టంగా సులభంగా నేర్చుకో వాలన్నారు. కార్యక్రమ ంలో ఉపాధ్యాయులు వాసిరెడ్డి, పెంచలయ్య, అప్పిరెడ్డి, రమేష్, లక్ష్మణ చారి,శివకుమార్,ఈశ్వర్,ప్రభాకర్‌రెడ్డి తదితరులున్నారు.

కోహీర్ : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచెర్యాగడిలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిపారు. విద్యార్థులు వివిధ రకాలైన గణితానికి సంబంధించిన మోడల్స్‌ను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ.. ఇలాంటి ప్రదర్శన వల్ల విద్యార్థుల్లో గణితం మీద ఆసక్తి కలుగుతుందని గణితన్ని సులువుగా అర్థం చేసుకుంటారన్నారు. విద్యార్థులు వారు తయారు చేసిన భిన్నాలు, పూర్ణ సంఖ్యల సంకలనం వ్యవకలనం, చతుర్భుజాల్లో రకాలు 3డీ షేపులతో తయారుచేసిన రోబోట్‌ను చాలా చక్కగా ప్రదర్శించారు. విద్యార్థులు అక్షయ, తాహెర్ పాషా, రోహిత్, ఝాన్సీ మెరి మరియు 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గణితం బోధించే ఉపాధ్యాయులకు కూడా బోధన సులభతర మవుతుందని గణితం బోధించే ఉపాధ్యాయుడు శివలింగయ్య వలి సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , శ్రీమతి ఎలిసి, పద్మయ, స్వాతి, శరణప్ప, కుమారి హెబ్సిబా పాల్గొన్నారు.

సదాశివపేట : పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంతిని జిల్లా ఉప విద్యాధికారి రుక్మారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుమలతలు పాల్గొని రామానుజన్ చిత్రపటానికి పూల నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత నమూనా ప్రదర్శనలను వీక్షించి, విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మెన్ కుచి శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రణీత రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్‌లోని విజేత స్కూల్‌లో మాథ్స్ డే ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు మ్యాథమెటిక్స్‌లో ట్రిక్స్ నేర్చుకోవాలని ఉన్నత స్థాయిలో ఎదగాలన్నారు. మ్యాథ్స్ టీచర్స్ అందరికీ శాలువాతో సన్మానించారు. విజేత స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి స్టాప్ టీచర్ తదితరులు పాల్గొన్నారు..











ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డెలిఫిన్ లివర్, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





పల్లవి కిడ్జ్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నర్రెగూడెంలోని పల్లవి కిడ్స్ పాఠశాలలో క్రిస్మస్ సెలబ్రేషన్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల డైరెక్టర్ క్రాంతికుమార్, పాఠశాల సెంటర్ హెడ్ త్రివేణి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను పాఠశాల ఆవరణలో నిర్వహించడం ఎంతో సంతోషకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్యాణి, హేమలత, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM SPECIAL JUDICIAL MAGISTRATE OF 1ST CLASS (MOBILE) COURT AT MEDAK

O.S No. 738 of 2022

Between:
Sathyaboina Shankaraiah
1. To whomsoever it may concern ...Plaintiff

AND

2. The Manager, LIC of India, Medak Branch ...Defendants

NOTICE

To whomsoever it may concern (defendant No.1),

That this case is filed by the plaintiff against the defendants SUIT FOR DECLARATION OF LEGALLY DIED, PLAINT FILED UNDER SECTION 108 OF EVIDENCE ACT Sucession Act vide O.S. No. 738 of 2022 on the file of Hon'ble Ist Additional Junior Civil Judge- Cum Special Judicial Magistrate of I" Class (Mobile) Court Medak.

That this case is posted on 10-01-2025 for Paper publication notice before this Hon'ble It Additional Junior Civil Judge- Cum Special Judicial Magistrate of Ist Class (Mobile) Court Medak at 10:30 AM. Hence hereby publishing this notice to whomsoever it may concern to be present either personally or through Advocate on the said date before the said Hon'ble court. Failing which the matter will be decided in absence.

Hence this notice.

Sd/-
K. Subhash Chandra Goud
Ch. Kiran Raj
Advocates
Medak

IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT: SANGAREDDY DIST SANGAREDDY

E.P. NO. 20 OF 2023
IN
ABR/CF/NO. 129 OF 2022

BETWEEN:
M/S.MARGADARSI CHIT FUND PVT. LTD., ...Decree Holder

AND

MRS. K. SWAHI PAVANI and others ....Judgement Debtors

JDR.3. MR. Kalvameedi Laxman Goud S/o K. Papa Goud Occ: Pro: M/s. Shiva Sai Dairy (Milk Chilling Centre) D.No. 8-65/12/D Opp: MPDO Office, Main Road, Jogipet R/o H.No. 8-16/5A Dayananad Road, Gouni Chowrastha Jogipet Dt SRD

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P the below mentioned properties is brought for Sale the to realize the Decretal amount of Rs.43,02,336-00. Auction is going to be held on 15.02.2025 at above said Court premises at 10:30 A.M Therefore, whoever are intrested in puchasing the below mentioned Properties can attend and participate in bid which is open to one and all.

SCHEDULE 'A' PROPERTY BELONGINGS TO JDR NO. 3 MR.K.LAXMAN GOUD VIDE DOCUMENT NO. 34573/2018 DATED. 05.09.2018, S.R.O. SANGAREDDY.

All that Open Plot No. 3 in Sy. No. 240A, (As per pahani Sy.No.240A/1 Extent of 137.16 Sq.Yds Situated at "NRK Colony" Kulbgoor Villege & G.P Sangareddy Mandal Sangareddy District and bounded as follows:-
North: Plot No. 4, East 30" Wide Road
South: Plot No.2 West Land of same in Sy.No.240

SCHEDULE 'B' PROPERTY BELONGINGS TO JDR NO.3 MR. K. LAXMAN GOUD VIDE DOCUMENT NO. 2618/2014 DATE 28.10.2014 S.R.O. JOGIPET.

All that house comprising of Shop. No. 7-82 admesuring 32.33 Sq. Yards or 291 Sq. Feets (in ground floor Build up area of a Shop measuring 291.Sq. Feets., and I floor built up area of Shop, measuring 291 Sq.fts., of RCC) thus the total built up area of 582 Sq.fts., of Ground & I floor, situated at Jogipet Andole Mandal Sangareddy Dist and bounded as follows:
North Dayanand Road
EastShop of Mr. D. Narayana
South: Sheri &House of Mohd Faisal
West: Shop of Mr. D. Sangameshwar.
The terms and conditions of the sale may be ascertained from the Baileef of the said Court. Bailiff

(BY ORDER OF THE COURT)
B.SANJEEVA REDDY
Advocate, Sangareddy

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
ఆదివారం | 22 డిసెంబర్ 2024 | www.navatelangana.com

రాష్ట్ర స్థాయి పోటీలకు మాసాయిపేట విద్యార్థిని ఎంపిక

విద్యార్థిని శ్రీనిధిని అభినందించిన ఉపాధ్యాయ బృందం



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రం నుండి ఈనెల 31 నుంచి జనవరి 2 వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్పు అథ్లెటిక్స్ పోటీలకు మాసాయిపేట ఉన్నత పాఠశాలకు చెందిన రామంతపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని శ్రీనిధి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మపురి శనివారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర క్రీడ సాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్పు 20 24 లో భాగంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సబ్ జూనియర్ విభాగం పోటీలలో శ్రీనిధి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీనిధికి మెడల్ ప్రశంస పత్రం రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించడానికి అవసరమైన షూస్ స్నాక్స్ పాఠశాల తరఫున అందజేసినట్లు తెలిపారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అద్భుతంగా ఉందన్నారు . ఉపాధ్యాయ బృందం ప్రజా పాలన ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనిధి ని అభినందించారు.

అంగన్వాడీ చిన్నారులకు పలకల పంపిణీ



నవతెలంగాణ-శివ్వంపేట

మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన పోతరాజు శిల్ప- శ్రీకాంత్ దంపతుల కూతురు హెత్రికా జన్మదినం సందర్భంగా శనివారం శివ్వంపేట ఫస్ట్ అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులందరికి శ్రీకాంత్-శిల్ప దంపతులు తమ స్వంత డబ్బులతో వాటర్ బాటిల్స్, పలకలు, ఆడుకోవడానికి పప్పి హౌస్ అందించారు. తన కూతురు పుట్టినరోజు సందర్భంగా ఎదో ఒక చిన్నపాటి సహకారం అందించాలనే ఉద్దేశ్యంతోనే అంగన్వాడీ చిన్నారులకు తోచిన విధంగా సహాయం అందించామన్నారు. అంగన్వాడీ చిన్నారులకు కూతురు జన్మదినం సందర్భంగా సహకారం అందించిన దాతలకు చిన్నారుల తల్లిదండ్రుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి తెలిపారు.

విద్యుత్ కార్మిక సంఘం నూతన కార్యవరం ఎన్నిక



నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నూతన తూప్రాన్ డివిజన్ కార్యవర్గాన్ని జిల్లా సెక్రెటరీ ఓరం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. తూప్రాన్ డివిజన్ అధ్యక్షులుగా చేపూరి రాములు, ప్రధాన కార్యదర్శిగా శివ వెంకటయ్యలను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఓరం సత్యనారాయణ తూప్రాన్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం తూప్రాన్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని తూప్రాన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సూరారం చంద్రమౌళి, దేవరాజు, అడిషనల్ సెక్రటరీ గుండా స్వామి, కోశాధికారిగా టంకరి మధుసూదన్, వైస్ ప్రెసిడెంట్‌గా ఆకుల ప్రసాద్, గాజుల రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా రాజయ్య, దశరథ్, సందీప్, కుమారస్వామి, డివిజన్ సలహాదారులుగా కుంట మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

చదువుతోపాటు క్రీడలు ఎంతో దోహదం

ఎంఈఓ తారా సింగ్



నవతెలంగాణ-నర్సాపూర్

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో దోహదపడతాయని మండల విద్యాధికారి తారా సింగ్ అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని డాన్ బాస్కో పాఠశాలలో స్పోర్ట్స్ డే సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడల పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు శనివారం ఎంఈఓ తారా సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ తారా సింగ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమేనన్నారు. ఓటమి చెందిన విద్యార్థులు బాధపడకుండా విజయం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నర్సిరెడ్డి, కరస్పాండెంట్ యశ్వంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ మేఘమాల, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులుగా మణిరామ్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల యూటీఎఫ్ అధ్యక్షులుగా మణిరామ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మణిరామ్, ఉపాధ్యక్షులుగా రవిబాబు, మాధురి, ప్రధాన కార్యదర్శిగా నగేష్, కోశాధికారిగా శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్గా జగదీష్‌తో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 317 జి. ఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సమస్యలు పరిష్కరించాలని, ట్రెజరీలలో పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు., సీపీస్ రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మిగిలిన డీఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మైనారిటీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు

నవతెలంగాణ-మెదక్

మైనార్టీ మహిళలకు ప్రతి రేషన్ కార్డుకు ఒకటి చొప్పున కుట్టు మిషన్‌లను అందజేస్తామని మైనారిటీ జిల్లా అధికారి జములా నాయక్ తెలిపారు. అర్హులు వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుట్టు మిషన్ నేర్చుకున్నట్లు శిక్షణ పొందిన సర్టిఫికెట్ ఉన్న మహిళలు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ నెల 21 నుంచి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.

అనిల్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు చిట్టిమిల్ల అనిల్‌ను కొంపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి శనివారం పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు చిట్టిమిల అనిల్‌కు స్టోన్స్ రావడంతో కొంపల్లిలోని శ్రీ మెరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నర్సారెడ్డి ఆసుపత్రికి వెళ్లి, వైద్యులతో మాట్లాడి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, తూప్రాన్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు ఉమర్, సమీర్, హరిందర్, పాల్గొన్నారు.

హైదరాబాద్ బయలుదేరిన ఏసుక్రీస్తు భక్తులు



నవతెలంగాణ-నిజాంపేట

హైదరాబాదులోనీ ఎల్బీ స్టేడియంలో జరిగే క్రిస్మస్ వేడుకలకు చల్మెడ గ్రామ పాస్టర్ రాజు ఆధ్వర్యంలో గ్లోరీ పెంతుకోస్తు దేవుని సంఘము సభ్యులు శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా" గ్లోరీ పెంటకోస్టల్ చర్చి ఆఫ్ గాడ్ "పాస్టర్ రాజు మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే క్రిస్మస్ వేడుకలకు మండల పరిధిలోని చల్మెడ సంఘస్తులమందరము కలిసి వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. హైదరాబాద్‌కు బయలుదేరిన వారిలో సెక్రటరీ ఏ సునీత, కమిటీ సభ్యులు వడ్డే శ్రీనివాస్, శివనూరు చంద్రం, బొట్ల మోజెస్, కాకి అనసూయ, కొమనంపల్లి మంజుల, రాగుల పుష్పమ్మ, కాకి రుక్కమ్మ, తదితరులు ఉన్నారు.

మెతుకుసీమ గిరిజన బిడ్డలకు దక్కిన అపూర్వ గౌరవం



నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్‌కు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం చేసిన పాపన్నపేట విద్యార్థులు

నవతెలంగాణ-పాపన్నపేట



వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు విలువలు అందరికీ విస్తరించాలన్న ఉద్దేశంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మధ్య ప్రదేశ్‌లోని భోపాల్‌లో నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్‌ను డిసెంబర్ 21, 22 తేదీలలో నిర్వహించింది. ఈ సాంస్కృతిక వేడుకకు తెలంగాణ రాష్ట్రం నుంచి మెదక్ జిల్లా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు గిరిజన సంప్రదాయాన్ని నృత్య రూపంలో ప్రదర్శించారు. చక్కని వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఎలాంటి రికార్డింగ్‌ను వాడకుండా విద్యార్థులే వాయిద్యాలను వాయిస్తూ, సేవాలాల్ పాట పాడుతూ తీజ్ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రదర్శించారు. మొత్తం 29 రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర కల్చరల్ కో ఆర్డినేటర్ గిరి, ఈ నృత్యానికి కొరియోగ్రఫీ చేసిన తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ కాంత్, ఇందిర ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి లో నృత్య ప్రదర్శన చేసే అవకాశం రావడం పాఠశాలకు దక్కిన అపూర్వమైన గౌరవమన్నారు. జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి రాదాకిషన్, ఏఎంఓ సుదర్శన మూర్తి, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, మండల విద్యాభిమానులు అభినందించారు.

అమిత్ షాను వెంటనే బర్త రఫ్ చేయాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్

అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను పదవి నుంచి వెంటనే భర్త్ రఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.మల్లేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మెదక్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద అమిత్ షా దిష్టిబొను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.మల్లేశం మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజ్యాంగ రూపశిల్పి అయిన అంబేద్కర్‌పై అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. రాజ్యాంగ రూపకల్పనలోగాని, ఈ దేశ దళిత, బహుజన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన కృషి, త్యాగం ఎనలేనిదన్నారు. ఈ దేశం కోసం అనేక త్యాగాలు చేసి, బడుగు, బలహీన వర్గాల కోసం, దళితుల కోసం కృషి చేసిన అంబేద్కర్‌పై రాజ్యాంగానికి విరుద్ధంగా అమిత్ షా మాట్లాడారన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ రాజ్యాంగ రూపకల్పన చేసిన అంబేద్కర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలిస్తూ మాట్లాడిన అమిత్ షాను హెూం మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరెంకల మల్లేశం, మహేందర్ రెడ్డి, బాలమణి, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, నాగరాజు,అజయ్, నాయకులు గౌరీ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం.



నవతెలంగాణ-టేక్మాల్

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని ఆదర్శ యువజన సంఘం కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. టేక్మాల్ మండల కేంద్రంలో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..నవ భారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గురించి ప్రస్తావించిన అమిత్‌షా తీరు తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారన్నారు. భారత రాజ్యాంగానికి మొదటి విలన్‌గా బీజేపీ ఐతే, రెండవ విలన్ అగ్ర వర్ణ, ఆధిపత్యంలో అనేక పర్యాల మధ్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు, భారత రాజ్యాంగానికి బద్ధ శత్రువులని పేర్కొన్నారు. అమిత్‌షా యావత్ భారత ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, నాయకులు, పాపయ్య, నాయికోటీ భాస్కర్ , చింతా రవి,యంఏ సలీం, గోవింద చారి, అవినాష్ కుమార్ సాయిబాబా, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు, యువజన సంఘం నాయకులు దుర్గష్ అనిల్ నవీన్ పాల్గొన్నారు

పాఠశాలల్లో ఘనంగా పోషకాహార దినోత్సవం







నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాయపల్లిలో ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ పి.శారద ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.శారద మాట్లాడుతూ పోషక పదార్థాలు, కూరగాయలకు సంబంధించిన అంశాలను చక్కగా జాతీయ పోషకాహార దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అనేక రకాలైన కూరగాయలను తీసుకువచ్చి, విద్యార్థులందరికీ వాటి ప్రాముఖ్యత తెలిసేలా న్యూట్రిషన్ డే సెలబ్రేషన్స్ కూడా నిర్వహించామని తెలిపారు. పోషక ఆహార విలువల గురించి ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ పి.శారద ప్రతి ఒక్క కూరగాయల గురించి విపులంగా వివరించారు. ఏ కూరగాయలలో ఏ రకమైన విటమిన్లు లభిస్తాయో, వాటి గురించి విద్యార్థులకు తెలియజేశారు. కూరగాయలలో ఆకుపచ్చ ఆకుకూరలు, టమాటా, కాకరకాయ, సొరకాయ, చిక్కుడుకాయ, క్యాలీఫ్లవర్, బెండకాయ, బీరకాయ, బీర్నిస్, ఆలుగడ్డ, చామగడ్డతో ఇతర కూరగాయల గురించి చాలా చక్కగా వివరించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులచే ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు, విద్యార్థినిలు యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలపై ఉపాధ్యాయ బృందం అవగాహన కల్పించారు. యోగ,ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు. యోగా, జ్ఞానం వల్ల విగ్రహ శక్తి పెంపొం దించుకోవడంతో పాటు జ్ఞాపకశక్తి మెరుగుపడు తుందని విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు జి.సిద్దిరాములు, శివకుమార్, గణిత శాస్త్ర బోధకురాలు వసుధ, రతన్ రవీందర్, జ్యోతి, పద్మవి, విద్యార్థులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అరుణ మాట్లాడుతూ .విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలు తీసుకురావడం జరిగిందని, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, భాను, శ్రీకాంత్, రాజేందర్, శ్రీనివాస్, బాలలక్ష్మి, ప్రమీల పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ఆహార దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కేంద్రాల్లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలో జరిగే ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆహార పదార్థాలను విద్యార్థుల తల్లిదండ్రుల ముందు ఉంచి వాటిలో లభ్యమయ్యే విటమిన్‌ల గురించి తెలియజేశారు. ఏఏ పదార్థాల్లో ఎంత విటమిన్ ఉన్నదనే విషయాలను వివరించారు. ఏఏ పదార్థాలు తీసుకుంటే ఎంత మోతాదులో శక్తి ఉత్పత్తి అవుతుందనే విషయాలను వివరించారు. ఏ వయసు వారు ఎంత తీసుకోవాలి, ఏమేమి తినాలనే విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు







శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ..

నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో శనివారం నిర్వహించిన గణిత దినోత్సవానికి తూప్రాన్ ఎంఈఓ పర్వతి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులకు క్విజ్, వ్యాసరసన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంలో ఎంఈఓ పార్వతి సత్యనారాయణ మాట్లాడుతూ బాల్యదశ నుంచే గణితం పట్ల శ్రద్ధ పెంచుకొని మంచి విద్యా నైపుణ్యతలు కలిగిన గణిత ఫార్ములాలతో గణిత సమస్యలను పరిష్కరించే సాధన చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని లక్ష్యంతో ముందుకెళ్లి భవిష్యత్తులో అత్యున్నతమైన స్థానంలో స్థిరపడాలని సూచించారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థులకు మెమొంటోలను ఎంఈఓ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణారావు, డీన్ అశోక్, సి అండ్ ఐకాన్ ఇన్చార్జ్ రాజేష్, సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీధర్ గౌడ్, కళావతి, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

గీతా స్కూల్‌లో ..

తూప్రాన్ గీతా స్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిలో భాగంగా పాఠశాలలో గణిత సంబంధమైన పలు ఆసక్తికరమైన ప్రదర్శనలు చేసి విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థులు గణితం పాటలపై నృత్యం చేసి అలరించారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థి సాయి మణికంఠ వంద గణిత ఫార్ములాలను చూడకుండా ఐదు నిమిషాలలో చెప్పి అబ్బురపరచాడు. విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ సి. హెచ్.వెంకటకృష్ణారావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్‌పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్‌లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జడ్పీహెచ్ఎస్‌లో..

తూప్రాన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాయపల్లిలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదినం సందర్భంగా శనివారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ పి.శారద ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.శారద మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులచే అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారు. భిన్న ఆకృతులలో గణితం, గణిత శాస్త్రానికి సంబంధించిన కోణాలు, త్రిభుజాలు, కారణాంకాలు, ఎత్తులు వంటి విషయాలపై గణితంలో వారు నేర్చుకున్నా, తెలుసుకున్న అంశాలను చక్కగా ఫజిల్, చార్టు రూపంలో పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించారని తెలిపారు. అదేవిధంగా ఉపన్యాసాలు, గణితానికి సంబంధించి న పాటలపై నృత్యాలు చేయడంతో పాటు క్విజ్ పోటీలను నిర్వహించామని పేర్కొన్నారు. వివిధ రకాల ఆటలు పాఠశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.సిద్దిరాములు, శివకుమార్, గణిత శాస్త్ర బోధకురాలు వసుధ, రతన్ రవీందర్, జ్యోతి, పద్మవి, విద్యార్థులు, పాల్గొన్నారు.



నవతెలంగాణ-నార్సింగి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం ఎంఈఓ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళీ మోహన్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ గణిత శాస్త్ర నమూనాలతో పాఠశాల ఆవరణలో ప్రదర్శన, క్విజ్ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రదర్శన విభాగంలో సాత్విక్ టీమ్, క్విజ్ లో ఉదయ్ టీమ్ విజేతలుగా నిలిచి బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రామకృష్ణ, స్వామి, వెంకటేశ్వర శర్మ, ఉపాధ్యాయ బృందం పూర్ణ చందర్, పుష్ప లత, వెంకటేశం, ప్రసాద్, భాస్కర్, కిషన్, లలిత, మాధవి పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం మక్క రాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా చిత్ర లేఖన పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు పాండు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం పాఠశాలలో గణిత శాస్త్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై ఫర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మహేందర్ ముఖ్య అతిథులుగా హాజరై గణిత శాస్త్ర ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు గణిత శాస్త్ర గొప్పతనాన్ని తెలియజేస్తూ వివిధ ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జామి, వైస్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట : మండలంలోని పిలుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహిం చారు. గణితానికి సంబంధించిన పరికరాలతో విద్యార్థులతో గణితానికి సంబందించిన కిట్లను తయారుచేయించడం, లెక్కలకు సంబందించిన క్విజ్ పోటీలను నిర్వహించి, విద్యార్థులలో దాగివున్న గణిత శాస్త్రానికి సంబందించిన పరిజ్ఞానాన్ని వెలికితీశారు. అనంతరం విద్యార్థులతో డాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అంతకు ముందు గణిత పితామహుడు శ్రీనివాసన్ రామానుజం చిత్రపటానికి ఎచ్ఎం యాదగిరి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జేత్యా సురేష్ రెడ్డి,నాగేందర్ రెడ్డి, దివ్య స్వప్న, భాస్కర్, శ్రీధర్ రెడ్డి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల హుండీ ఆదాయం రూ. 41.96 లక్షలు

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానం హుండీ ఆదాయం రూ.41,96,612లు వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, సుధాకర్ రెడ్డి సహాయ కమిషనర్ తెలిపారు. హుండీ లెక్కింపుకు శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. 59 రోజులకుగాను హుండీ ఆదాయం రూ.41,96,612ల ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆలయ సిబ్బంది, పాపన్నపేట పోలీస్ సిబ్బంది సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవతెలంగాణ-చేగుంట

ముఖ్యమంత్రి హెూదాలో మొదటిసారి మెదక్ జిల్లా పర్యటనకు వస్తున్న రేవంత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వెళ్తూ శనివారం చేగుంట మండల కేంద్రం గాంధీ చౌరస్తాలో కార్యకర్తలతో కలిసి కొద్దిసేపు ఆగారు. మెదక్ జిల్లా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హనుమంతరావును, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌లను చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకుడు వెంగళరావు, నార్సింగ్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి కనకయ్య, మహిళా నాయకురాలు కురుమలక్ష్మీతో పాటు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కమీషన్ చైర్మన్‌తో పిల్లి సుధాకర్ భేటి!

ఆర్టికల్ 341 రాజ్యాంగ సవరణ లేకుండా వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం



నవతెలంగాణ- నిజాంపేట

హైదరాబాద్‌లో బూర్గుల రామకృష్ణ భవన్‌లో ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌తో సుదీర్ఘ భేటీ కావడం జరిగిందని మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పేర్కొన్నారు. వర్గీకరణ పట్ల తమ అభిప్రాయాలను వివరించామని తెలిపారు. ఆర్టికల్ 341 రాజ్యాంగ సవరణ లేకుండా జరిగే వర్గీకరణ ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమన్నారు. రిజర్వేషన్లు సామాజిక అంతరాలను ప్రారదోలడానికి కల్పించినవి, ఆర్థిక అంతరాలకోసం కాదన్నారు. ఒక కులం వెనుకబాటుకు మరొక కులం కారణం కానేకాదనీ యస్సీ కులాలలో ఏమైన వెనుకబాటుతనంను ప్రభుత్వం గుర్తిస్తే దానికి పరిష్కారం వర్గీకరణ కాదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ, లెదా కార్పొరేషన్ ఏర్పాటు చేయవచ్చున్నారు. నిర్దిష్టమైన లెక్కలు లేకుండా ఆ కులం సమగ్ర సమాచారం లేకుండా వర్గీకరణ చేస్తే అది లోపభూయిష్టమేనని గమనించాలన్నారు. తెలంగాణలో చేపట్టిన కుల గణన పూర్తికాకుండా కమీషన్ నివేదిక ఇవ్వోద్దని తెలియజేయడం జరిగిందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రస్తుతపు లెక్కలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్, అద్దంకి యువసేన గార ఉపేందర్, నరేష్, భరత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీలకన్నా ముందే అంబులెన్స్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

అంబులెన్స్‌ను ప్రతిపక్షం వారు ఎలా ప్రారంభిస్తారు.



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్ ప్రారంభోత్సవానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఈనెల 22 న ఆదివారం ఉదయం 9 గం. సమయం ఇచ్చారు. ఇదే విషయమై ఆసుపత్రి వర్గాలు అందరికీ సమాచారం అందించారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన అంబులెన్సు ను ఇతర పార్టీ ప్రజా ప్రతినిధులు ఎలా ప్రారంభిస్తారని, ఒక రోజు ముందు శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులే 108 అంబులెన్స్‌ను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్ అంబులెన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అన్ని మండలాలకు 108 అంబులెన్స్‌లను సీఎం రేవంత్ రెడ్డి అంద చేశారని, అన్ని మండలాలలో 108 అంబులెన్స్ ప్రారంభించ నప్పటికీ నార్సింగి మండలంలో మాత్రం ప్రారంభించక పోవడం దురదృష్టకరమన్నారు. రోగుల అవస్థలను గమనించి 108 అంబులెన్స్‌ను శనివారం ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి అంబులెన్స్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జప్తి శివునూర్ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా, ఫిషర్మన్ అధ్యక్షుడు గుర్రాల సుధాకర్, ఏంఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్, ఎస్టీ సెల్ శంకర్ నాయక్, నాయకులు తాళ్ళ చిన్న కృష్ణా గౌడ్, దొంతి స్వామి, మోతీ లాల్, జహీర్, యేమికే రాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్క నా బాధ్యత



నవతెలంగాణ-టేక్మాల్

మొక్క నా బాధ్యత కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో శనివారం మామిడి మొక్కల పంపిణీ.. కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎం రామకృష్ణ పాల్గొని గ్రూపు సభ్యులకు ఒక్కొక్కరికి మామిడి మొక్కలను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవితకాలంలో ఐదు మొక్కలను నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించి ఫలాలు భావితరాలకు అందించేలా వాటి బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ గురుతర బాధ్యతను భావితరాలు స్ఫూర్తిదాయకంగా నిల్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపియం రామకృష్ణ, సిసి జానబాయి, సిసి ఇందిర, సిఏ సంజీవరెడ్డి, ఓబిలు, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
ఆదివారం | 22 డిసెంబర్ 2024 | www.navatelangana.com

రైతులు దేశానికి వెన్నుముక

-మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్
-రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్ధిపేట

రైతులు దేశానికి వెన్నుముక అని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఇరిస్ పాఠశాల విద్యార్థులు స్వచ్ఛబడినీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐదో ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది డిసెంబర్ 23ని జాతీయ రైతు దినోత్సవంగా చేసుకుంటామన్నారు. మన జీవితాల్లో రైతుల సహకారాన్ని గౌరవించడం, గుర్తించడం కోసం జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. వరి సాగు, ఇతర సాగు విధానాలని విద్యార్థులకు వివరించారు. వరి పంట వేయాలని ఎంపిక చేసే పొలం నేల యొక్క స్వభావమును బట్టి నేల పరీక్షలు చేపించి భూమి యొక్క లోపాలను తెలుసుకోవడం మంచిదన్నారు. వల్లభ్ అనే విద్యార్థి రైతుల గురించి వ్యవసాయం గురించి అడిగిన ప్రశ్నలకు చురుకైన సమాధానాలు తెలిపినందుకుగాను ప్రశంసా పత్రం, జ్యూట్ బ్యాగ్, సేంద్రియ ఎరువును కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దీప్తి నాగరాజు, డాక్టర్ స్వామినాథన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాం చుట్టూ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్‌తో కలిసి కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు ఏర్పాటు అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరివాహక ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు. ప్రతి 3నెలలకి ఒకసారి రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి గోదాం స్ట్రాంగ్ రూం తలుపులు తెరిచి లోపల అన్నింటిని చెక్ చేసి మళ్ళీ సీల్ వెయ్యాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఏఓ అబ్దుల్ రహమాన్ తదితరులున్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరణ





నవతెలంగాణ-కొమురవెల్లి

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలు 2025 జనవరి 25 నుంచి 28 తేదీల్లో సంగారెడ్డిలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక అంశాలు, కార్మికులు, కర్షకులు, పేదలు, మహిళలు, ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లుగా అనుసరిస్తున్న నయా ఉదార వాద ఆర్థిక విధానాలు పరిశ్రమిక రంగాన్ని వ్యవసా యకరంగాన్ని దివాలా తీస్తున్నాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందరి ద్రాక్షలా మారిందని, ఆర్థిక సమానతలు పెద్ద ఎత్తున పెరుగుతుందని ప్రజలు చెమటోడ్చిన ఈ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌక గా కట్టబెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజెంట్ కార్మికులు రైతులు విద్యార్థులు ఉద్యోగులు అనేక ఆశలు పెట్టుకున్నారని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. హామీల కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. వాళ్ళు ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసింగ పోరాడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. జనవరి 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభకు కార్మికులు, పరిషత్ మహిళలు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, మండల నాయకులు తేలు ఇస్తారి, సాయిలు, బోడిగం వరలక్ష్మి, నరసవ్వ ,తాడూరు మల్లేశం, పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల

నిరంతరం ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు 2025 జనవరి 25 నుంచి28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఆ పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి తెలిపారు. పార్టీ మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సత్తిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక అంశాలు, కార్మికులు, కర్షకులు, పేదలు, మహిళలు, ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లుగా అనుసరిస్తున్న నయా ఉదార వాద ఆర్థిక విధానాలు పరిశ్రమిక రంగాన్ని వ్యవసా యకరంగాన్ని దివాలా తీస్తున్నాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందరి ద్రాక్షలా మారిందని, ఆర్థిక సమానతలు పెద్ద ఎత్తున పెరుగుతుందని ప్రజలు చెమటోడ్చిన ఈ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌక గా కట్టబెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజెంట్ కార్మికులు రైతులు విద్యార్థులు ఉద్యోగులు అనేక ఆశలు పెట్టుకున్నారని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. హామీల కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. వాళ్ళు ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసింగ పోరాడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం సీపీఐ(ఎం) అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య, గొర్రె శ్రీనివాస్, స్వర్గం శ్రీకాంత్, దర్శనం రమేష్, రేపాక కుమార్, మల్కని ఎల్లయ్య, దొండ కాయల సంపత్, సూర్న తిరుపతి, ఎండి కరీం, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -దుబ్బాక

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ కోరారు. ఈ రాష్ట్ర మహాసభల కోసం శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఇంటింటా విరాళాల సేకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభల్లో గత మూడేళ్ళ కాలంలో జరిగిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల కొరకు కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అనేక రకాల సమస్యలను గుర్తిస్తూ ప్రజాసంక్షేమం కోసం పనిచేసే విధంగా ప్రభుత్వాలపై ,అధికారుల పైన ఒత్తిడి తీసుకొచ్చే విధంగా సీపీఐ(ఎం) పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న బీడీ కార్మికుల సమస్యలతో పాటు అన్ని వర్గాల కార్మికుల సమస్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారాల కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఈ మహాసభల జయప్రదం కోసం దుబ్బాక ప్రాంతంలోని ప్రజలు,శ్రేయోభిలాషులు సహాయ సహకారాలనందించి మహాసభల జయప్రదం కోసం తోడ్పాటు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, నాయకులు బత్తుల రాజు, మెరుగు రాజు,ఎండీ.సాజిద్, ప్రశాంత్, మహేష్, లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా వెంటనే పదవికి రాజీనామా చేయాలి

-సీపీఐ(ఎం), కేవీపీఎస్, రైతు సంఘాల నాయకులు డిమాండ్



నవతెలంగాణ-మిరుదొడ్డి

పార్లమెంటులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ, సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్, రైతు సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, రైతు బడి యూట్యూబర్స్, అంబేద్కర్ యువజన సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు ఎల్లం నర్సింలు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓటు హక్కును కల్పించి రాజకీయంలోకి తీసుకువస్తే నేడు రాజకీయం చేసే నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పుడు పార్లమెంట్లో ఉన్నారంటే అంబేద్కర్ పెట్టిన బిక్షే అని మండిపడ్డారు. అంబేద్కర్ పై విమర్శలు చేస్తే వారిపై తగు చర్యలు తప్పవని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), కేవీపీఎస్, రైతు సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

నాగదేవత ఫీడర్ కింద ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ఉదయం 9:30 నుంచి 12:30 వరకు ఉంటుందని, 11 కేవీ లైన్ నిర్వహణ, చెట్లను కత్తిరించే పని ఉన్నదని విద్యుత్ శాఖ ఏడీఈ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నసీర్ నగర్, కప్పలకుంట్, గ్రీన్‌కాలనీ, యెల్లారెడ్డినగర్, సీతారాంనగర్, హరీష్ రావు నగర్, గాడిచర్లపల్లి, నాగదేవత క్రాస్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు, పరిశ్రమల వారు, ప్రజలు తమకు సహకరించాలని కోరారు.

గంగిరెద్దుల కాలనీలో ఇండ్ల సర్వే



నవతెలంగాణ-నంగునూరు

ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంలో భాగంగా నంగునూరు గ్రామంలోని గంగిరెద్దుల కాలనీలో సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీఓ, ఏపీఓ ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, జూనియర్ అసిస్టెంట్ మల్లేశం, ఎఫ్ ఎ నరసింగరావు, బిల్ కలెక్టర్ బి.అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు దాసరి కిషన్, తుపాకుల లావణ్య గంగిరెద్దుల కాలనీ వాసులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో కూలి రైతు మృతి

నవతెలంగాణ-మిరుదొడ్డి



గుండెపోటుతో కూలి మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కారడి నాగరాజ్(48)అనే కూలి రైతు గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం మధ్యాహ్నాం రెండు గంటల సమయంలో చాతిలో నొప్పి రావడంతో గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుడిని సంప్రదిస్తే పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించడంతో, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. తన కూతురు నందిని తలకొరివి పట్టడంతో గ్రామ ప్రజలు కన్నీటి పర్యాంతమయ్యారు. నాగరాజుది రెక్కడితే గానీ డొక్కాడని స్థితిలో ఉన్న ఆ నిరుపేద కుటుంబం ఇంటి పెద్దదిక్కును కోల్పోవడంతో రోడ్డున పడింది. ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం, మానవతవాదులు, సహృదయంతో, ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అంగన్వాడీకి వాటర్ బాటిళ్ల పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో ఉన్న 11వ అంగన్వాడీ కేంద్రానికి వాటర్ బాటిళ్లను పంపిణీ చేసినట్లు టీచర్ మనోరమ్మ తెలిపారు. శనివారం ఎంఆర్ఎఫ్ షోరూమ్ యజమానులు వేముల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ఎఫ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులు



నవతెలంగాణ-గజ్వేల్

కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను భవిష్యత్తులో మరింతగా ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నా మని కరాటే మాస్టర్ డి. కృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లా డుతూ నాలుగో జాతీయస్థాయి కరాట పోటీలను ఇటీవల హైదరాబాద్ జీడిమెట్ల షాపూర్‌లో నిర్వహించారు. చరణ్ సెల్ఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో సిద్దిపేట జిల్లా మర్కుక చెందిన అరుణోదయ విద్యాలయం విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. ఇందులో భాగంగా బంగారు పతకాలు, వెండి బతకాలు, కంస్య పథకాలను సాధించారన్నారు. ఇందులో దేవాన్ సింగ్, మునిష్ కుమార్, అన్యానసింగ్, అలాగే జస్మిత్ అఖిల్ వెండి పథకాలు, అర్జున్, వర్షిత్, కాంస్య పథకాలు సాధించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సమంత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండల పరిధిలోని బొబ్బయపల్లి గ్రామానికి చెందిన శ్యామల రూ.24వేలు, వెంకటలక్ష్మి.రూ.17500, మేకల వినీత రూ.12వేలు, రామ్ రెడ్డి. రూ.20వేలు చెందిన చెక్కులను ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ రవీందర్ పంపిణీ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని చేర్యాల, బచ్చన్నపేట, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాలకు చెందిన లబ్దిదారులకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో చెక్కుల పంపిణీ మంజూరు విషయంలో రాజకీయాలు చేశారని, చెక్కులు మంజూరైన నేటికీ లబ్దిదారులకు అందలేదన్నారు. పక్కనే ఉన్న హరీశ్‌రావు ఆఫీసులో గత ఏడాది వచ్చిన చెక్కులను ఇతరుల పేరుపై బ్యాంకులో వేసి లక్షల్లో మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు. పేదలు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుంటారని వారిని మోసం చేయడం అంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుందన్నారు. అర్హులైన వారు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్క అర్హునికి సీఎంఆర్ఎఫ్ ను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మెన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, చేర్యాల, కొమురవెల్లి మండలాధ్యక్షులు కొమ్మురవి, మాహాదేవుని శ్రీనివాస్, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామెడీ జీవన్ రెడ్డి, చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, కార్యదర్శి దాసరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం

- సర్వ శిక్షణ అభినయ్ ఉపాధ్యాయులు లేక అవస్థలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

సర్వ శిక్షణ అభినయ్ ద్వారా పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమ్మె చేయడం మూలంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్ ఎక్కారు. అనంతరం మీరుదొడ్డి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఉన్నత అధికారులకు సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలు పట్టించుకోకపోవడంతో కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సక్రమంగా సెలబస్ పూర్తి కాకపోవడంతో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. విద్యార్థులకు సక్రమంగా విద్యా బోధన చేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులకు సంఘీభావం తెలిపి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకి రాకముందు మాయమాటలు చెప్పి ఉపాధ్యాయులతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని బీఆర్ఎస్ నాయకులు లింగం, వలాల సత్యనారాయణ అధికారులకు విన్నపించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సైన్స్ ఉపాధ్యాయులకు రాష్ట్ర సైన్స్ సెమినార్

- ఉపాధ్యాయులు తమ సెమినార్ పత్రాలు సమర్పించాలి
- డీఈఓ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్ది పేట

జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, స్పెషల్ ఆఫీసర్స్, రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, శిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో మన ప్రపంచంలో సైన్స్ అనే అంశంపై సైన్స్ సెమినార్‌ను ఉపాధ్యాయ అధ్యాపకులు, ఉపాధ్యాయులకు నిర్వహించనుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ 28 ఫిబ్రవరి, 2025న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు థీమ్ "మన ప్రపంచంలో సైన్స్ లో" ఉప థీమ్‌లు సైన్స్ యొక్క బోధనా సాధనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క చర్య లేదా ప్రభావం, ఎకోలాజికల్ బ్యాలెన్స్: స్కూల్స్‌లో సస్టైనబుల్ ఎకో సిస్టమ్ మేనేజ్‌మెంట్ కోసం వ్యూహాలు, విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆహార విద్య ఉపాధ్యాయుల పాత్ర, సైన్స్‌లో విద్య ప్రమాణాలను మెరుగుపరచడానికి, శాస్త్రీయ మార్గాలు, హెూమ్: కెమిస్ట్రీ నేర్చుకునే సాధనాలు, కొత్త కొత్త బోధన పద్ధతులతో వినూత్న బోధనవిధానాలు అన్ని తెలుపుతూపై అంశాలపైన రాష్ట్ర స్థాయి సెమినార్ కోసం, సైన్స్ ఎడ్యుకేషన్‌తో అనుబంధించబడిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ అధ్యాపకులు, ఇతర క్షేత్రస్థాయి కార్యదర్శులు, ఎన్‌జీఓల నుంచి సెమినార్ పత్రాలు ఆహ్వానించబడ్డాయని తెలిపారు. సెమినార్ పత్రాలు జనవరి 20 లోగా సమర్పించాలని సూచించారు. ఎంఈఓలు ఈ సమాచారాన్ని అన్ని పాఠశాలలకు చేరవేయాలని సూచించారు. టీజీఎస్‌సీఈఆర్‌టీఎస్ ఈఎంఐఎస్ఎఆర్ జిమెయిల్ ద్వారా తమ పత్రాలను పంపవలెనని తెలిపారు. పూర్తి వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ 9849699382 ను సంప్రదించవలెను తెలిపారు.

కేసును వ్యతిరేకించడం..అవినీతికి అజ్యమివ్వడమే..

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆరోపణ
- కేటీఆర్‌పై కేసు నమోదవ్వడం చట్టంపై విశ్వాసం రెట్టింపు



నవతెలంగాణ-బెజ్జంకి

గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా-ఈ కార్ రేసింగులో కేటీఆర్‌పై నమోదైన కేసును బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యతిరేకించడం.. అవినీతికి అజ్యమివ్వడమేనని భావన ఉత్పన్నమవుతోందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పదేళ్ల పరిపాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, అవినీతి, దోపిడి ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభలో సహనం కోల్పోయి ప్రవర్తిస్తున్నారని రత్నాకర్ రెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్‌పై కేసు నమోదవ్వడం చట్టాలపై రాష్ట్ర ప్రజలకు మరింత ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కృషి చేయకుండా సభను పక్కదారి పట్టించేల బీఆర్ఎస్ వ్యవహరించడం సభ సాంప్రదాయాలను విస్మరించడమేనని రత్నాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒంటెద్దు పోకడను మానుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి సహకరించాలని రత్నాకర్ రెడ్డి ప్రకటనలో సూచించారు.

సెయింట్ జోసెఫ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ ఆకుల రజిత వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కేడం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు జన్మదిన సందర్భంగా మనమందరం శాంతితో ఉండాలని, అందరితో ఐక్యంగా వుండాలని అన్నారు. గత 25 ఏండ్ల నుంచి సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో మతాలకు అతీతంగ విద్యార్థులకు శివ అందిస్తున్నారన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. విద్యార్థులు యేసు జన్మ వృత్తాంతాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఇ.విజయ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ ఐలేని అనిత శ్రీనివాస్, కౌన్సిలర్‌లు నళినీ దేవి రవి, చిత్తారి పద్మరవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దసమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. జిల్లా అధ్యక్షులు జాలిగామ బాలకిషన్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కొరకు 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. చాలిచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో గత ఏడాదిలో దీక్షలల్లో రేవంత్ రెడ్డి మీ సమస్యలను, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని తెలిపారు. ఏడాది పూర్తయినా హామీని పరిష్కరించలేదన్నారు. న్యాయమైన డిమాండును వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందన్నారు. పరిష్కరించని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. సమ్మె చేస్తున్న సందర్భంగా సిద్దిపేట కలెక్టరేట్ ముందు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ (పీటీఐ)గీసిన బొమ్మలను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ద్యాగ నవీన్ కుమార్, జిల్లా కోశాధికారి కరుణాకర్, రాష్ట్ర నాయకులు సురేందర్ జిల్లా నాయకులు వెంక రెడ్డి ,మహేంద్ర చారి, కృష్ణవేణి, రాజేష్, కనకరాజ్, వరలక్ష్మి, సావిత్రి, శేఖర్, క్రాంతి కుమార్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


గణిత మేళాను పరిశీలించిన డీఈవో



నవతెలంగాణ-కొండపాక

గణిత మేధావి శ్రీనివాస రామానుజ జన్మదిన సందర్భంగా జడ్పిహెచ్ఎస్ ఖమ్మంపల్లి ఉన్నత పాఠశాలలో గణితమేళా ను శనివారం నిర్వహించారు . విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్ మేళా ను సిద్ధిపేట డీఈఓ శ్రీనివాసరెడ్డి ప్రారంభించి పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం మానవుడు సాంకేతిక రంగంలో దూసుకెళ్లడానికి ఒక రాకెట్ లా పనిచేస్తుందని పేర్కొన్నాడు. గణితం అభ్యసిస్తే మిగిలిన సబ్జెక్టుల ని సులభంగా అర్థమవుతా య న్నారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు చిట్యాల విజేందర్ రెడ్డి విద్యార్థులందరికీ జామెంట్రీ బాక్సును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి , నోడల్ అధికారి విఠల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు మమతా, యాదగిరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాల నమోదు సర్వే పారదర్శకంగా చేయడం జరుగుతుందని, నేటి వరకు 45 శాతం సర్వే పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ తెలిపారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18 వ వార్డులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కమిషనర్ పరిశీలించారు. ఆయన వెంట సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వార్డు ఆఫీసర్లు, బీఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి, పలువురున్నారు

త్వరలోనే అందుబాటులోకి చిల్డ్రన్స్ పార్క్

రూ.40 లక్షల వ్యయంతో 18వ వార్డులో నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్‌ను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ తెలిపారు.పట్టణ వాసులకు, చిన్నారులకు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని అందించే విధంగా ఈ పార్కును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిల్డ్రన్స్ పార్క్‌ను ఆయన శనివారం పరిశీలించారు. పార్క్ పనులు తుది దశకు చేరాయన్నారు. ఆయన వెంట సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి, వర్క్ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి పలువురున్నారు.

గురుకులంలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశం పొందుటకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్-జేసీ బాలికల తొగుట రాంపూర్ పాఠశాల ప్రిన్సి పాల్ అజ్మత్ బేగం తెలిపారు. శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపిన సమాచారం అడ్మిషన్ కొరకు దరకాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఆన్లైన్లో రూ. 100 చెల్లించి అప్లికేషన్స్ ఈ నెల 21 నుంచి ఫిబ్రవరి 1వరకు అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ పరీక్ష ను ఫిబ్రవరి 23న ఉదయం 11 గం॥ నుంచి మధ్యాహ్నం 01 గం॥ వరకు నిర్వహిస్తారని వివరించారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశం ఉపయోగించుకొని ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోవాలని సూచించారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని ఎంఆర్ఓకు వినతి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆదేశాల మేరకు మండలంలోని గాగిలాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ రహెంకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మేక మల్లయ్య, కార్యదర్శి చింతల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ బండి గణేష్, శ్రీరాముల వెంకటేష్, ఏలూరి భాను చందర్, ఏలూరి శివ, తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్మికుల బకాయి జీతాలు చెల్లించాలి

-విధులు బహిష్కరించి కలెక్టరేట్ ముట్టడిస్తాం
-సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ 4 నుంచి 6 నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ గజ్వేల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రాంతంలోని గ్రామపంచాయతీ కార్మికులందరికి బకాయిపడ్డ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులు అప్పులు చేసి జీవనం గడుపుతున్నారన్నారు. వారి పట్ల చులకన భావంతో ప్రభుత్వం చూస్తుందని ధర్నాలు చేస్తే తప్ప జీతాలు వేయడం లేదని విమర్శించారు. జిల్లాస్థాయి పంచాయతీ అధికారులు పనులు చేయిస్తున్నారు. తప్ప కార్మికుల వేతనాలు పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే వేతనాలు వేయాలని లేనిచో విధులు బహిష్కరించి ఆందోళన చేపడుతామని కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకట చారి, బాబురావు, ఎల్లం, కనకయ్య, మల్లేశం, నాగరాజు, స్వామి, చెన్నయ్య పాల్గొన్నారు.

మత్తు పదార్థాల మోజులో యువత పడొద్దు

-దౌల్తాబాద్ ఏఎస్ఐ సాయిలు



నవతెలంగాణ-దౌల్తాబాద్

యువత గంజాయి, మత్తు పదార్థాల మోజులో పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఏఎస్ఐ సాయిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో కిరాణ షాప్‌ల్లో నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు శ్రద్ధవహించాలన్నారు. నిషేధిత మత్తు పదార్థాలను యువత ఎక్కడైనా వాడుతున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు కలిసిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్న అక్రమంగా రవాణా చేసిన, వాటిని విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మాశెట్టి నరేష్, సిల్వేరి ఆంజనేయులు కిరాణా షాపుల్లో గుట్కా, అంబర్ ప్యాకెట్స్, మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సతీష్, నార్కోటిక్ బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యోగ చేయడం వల్ల గుండె జబ్బులు దరి చేరవు

-తొగుట సీఐ ఎస్కే లతీఫ్



నవతెలంగాణ-తొగుట

యోగ చేయడం వల్ల ఎలాంటి గుండెజబ్బులు రావని, ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా ఉంటారని తొగుట సీఐ ఎస్కే లతీఫ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం-2024 సందర్భంగా తొగుట సీఐ ఆధ్వర్యంలో తొగుట ఎస్సై రవికాంతరావు, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, బేగంపేట్ ఎస్సై మహిపాల్ రెడ్డి, సర్కిల్ సిబ్బంది పోలీస్ స్టేషన్ ఆవరణలో యోగ చేశారు. సీఐ మాట్లాడుతూ ఆహారం అలవాట్లు, రోజు వారి పని వత్తిడి వలన అనేక మంది గుండె సంబంధిత వ్యాధులకు గురి అవుతున్నారని తెలిపారు. ఈ ధ్యాన కార్యక్రమం భాగంగా ప్రతి ఒక్కరు యోగ చేయాలని సూచించారు.

తైక్వాండోలో సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సిద్దిపేట



సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్ టెంపుల్ ఆఫ్ ఆర్ట్స్‌లో జరిగిన సీఎం ఎస్ కప్ ఉమ్మడి మెదక్ జిల్లా తైక్వాండో సెలక్షన్‌లో సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచినట్లు జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సబ్ జూనియర్ విభాగంలో ఈ.నిశాంత్, ఎం. విజయ్ గోల్డ్ మెడల్, బి.విఘ్నేశ్వరి, ఎం.పునీత్ రెడ్డి, సిహెచ్. అమేశ్వర్ సిల్వర్ మెడల్, జూనియర్ విభాగంలో ఎండి పర్వేస్ గోల్డ్ మెడల్, సిహెచ్ పృథ్వీరాజ్ సిల్వర్ సాధించినట్లు తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన వారు ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం, ఎస్ తైక్వాండో ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారని తెలిపారు.

ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట



వ్యాస మహర్షి యోగాస సొసైటీ, భారత స్వాభిమాన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వ్యాస మహర్షి యోగా సెంటర్‌లో ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కనీసం 15 నిమిషాలు ధ్యానాన్ని అలవాటు చేసుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, మానసిక శాంతి లభిస్తుందనీ వివరించారు. యునైటెడ్ నేషన్ ఆర్గనైజేషన్ డిసెంబర్ 21ని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా గుర్తించిన విషయం తెలిసిందేనని, ఇది మొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత స్వాభిమాన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రాములు, యోగ శిక్షకులు తోట సతీష్, తోట సంధ్య బసవరాజ్ కుమార్, పల్లె సురేష్ , నర్సింలు, వాసవి, సొసైటీ సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

కొడకండ్ల స్కూల్‌లో ఫుడ్ పేస్టు

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల ప్రాథమిక పాఠశాల లో తల్లిదండ్రుల సమావేశంతో పాటు ఫుడ్ పేస్టు నిర్వహిం చారు. శనివారం విద్యార్థులతో ఫుడ్ పేస్టు కార్యక్రమాన్ని హెచ్ఎం మధునాల శ్రీనివాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ వివిధ ఆహార పదార్థాలను తయారు చేసుకొని తీసుకురావడం ప్రాజెక్టు వర్క్ కింద ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులు సర్వపిండి, చపాతీలు ఉప్మా నువ్వుల లడ్డులు మక్క గారెలు పులిహోర ఇడ్లీలు బోండాలు పల్లి పట్టీలు వివిధ రకాల పదార్థాలు తీసుకొచ్చి వాటిని వేడితో తయారుచేశారన్నారు. వాటిలో ఉండే విటమిన్లు పిండి పదార్థాలు ఉన్నాయా అని తెలుసుకోవడం జరిగిందన్నారు. తర్వాత సహా పంక్తి భోజనాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వివో కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

-టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నవతెలంగాణ-నంగునూరు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవుల పల్లి యాదగిరి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టి ఆన్ లైన్ లో పేర్లు రాని వారికోసం తిరిగి పేర్లు చేర్చేందుకు త్వరలోనే సైట్ ఓపెన్ చేసి న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెలికాని యాదగిరి, దాసరి కిషన్, తుపాకుల లావణ్య శ్రీనివాస్, దేవులపల్లి కనకవ్వ, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, నర్సింగరావు, నరేశ్, అశోక్, కాంగ్రెస్ నాయకులు గుంటిపల్లి శ్రీనివాస్, అనరాజు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం ఎక్కి హల్చల్ చేసిన వ్యక్తి

జగ్గారెడ్డి రాకతో దిగివచ్చిన వ్యక్తి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి రాజంపేటకు చెందిన వెంకట అనే వ్యక్తి విద్యుత్ స్తంభాన్ని ఎక్కి హల్చల్ చేసిన సంఘటన సంగారెడ్డి విద్యుత్ కార్యాలయం ఎదుట ఉన్న 33/11 కె.వి గల భారీ స్తంభం ఎక్కి హల్ చల్ చేసి వెంకట్ విద్యుత్ స్తంభాన్ని ఎక్కేటప్పుడు కొందరు వ్యక్తులు గమనించి వెంటనే విద్యుత్ కార్యాలయానికి సమాచారం అందించడంతో విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ ఆపివేయడంతో ప్రమాదం తప్పింది. పోలీసులకు సమాచారం అందించడంతో డిఎస్పీ సత్తయ్య గౌడ్ పోలీస్ బృందంతో సంఘటన చేరుకొని విద్యుత్ స్తంభం నుండి ఆ వ్యక్తిని దింపే ప్రయత్నం చేశారు. విద్యుత్ స్తంభం ఎక్కిన వ్యక్తి జగ్గారెడ్డి వచ్చేంతవరకు దిగనని విద్యుత్ స్తంభం పైనే ఆ వ్యక్తి మూడు గంటలు పాటు అక్కడనే కూర్చున్నాడు. సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. ఎంత సేపటికి దిగి రాకపోవడంతో జగ్గారెడ్డి సంఘటన స్థలానికి చేరుకోగానే ఆ వ్యక్తి జగ్గారెడ్డిని చూసి విద్యుత్ స్తంభం పై నుండి దిగి వచ్చాడు. వెంకట తండ్రి చంద్రమౌళి మతిస్థిమితం లేదని పోలీసులకు చెప్పుకొని వచ్చారు. వెంకట్ కిందికి దిగగానే పోలీస్ స్టేషన్కు తరలించారు.

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-గజ్వేల్ : మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదారా బాద్‌లో శనివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ భాస్కర్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలిసిన గాడిపల్లి శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ వచ్చే బుధవారం నిర్వహించే అయ్యప్ప మహా పడిపూజకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక మంత్రికి అందజేశామన్నారు. మహా పడిపూజకు హాజరు కావడానికి ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లగిశెట్టి దుర్గం స్వామి, గంగిశెట్టి రాజు స్వామి, శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హెూం మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమాన పరిచే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని అమిత్‌షా మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట కొత్త బస్టాండ్ వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన మాట్లాడుతూ భారత పార్లమెంట్ చరిత్రలో బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత పై వ్యంగ్యంగా మాట్లాడటం హేయమైన చర్య అని బీజేపీ తన మనువాద ధోరణి మరోసారి పార్లమెంట్ సాక్షిగా బయట పడిందన్నారు. అమిత్ షా వాక్యాలు అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. మతోన్మాదుల నుంచి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమీత్షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేసి మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జాళిగపు శిరీష, అమ్ముల బాలనర్సయ్య, తాటోజు రవీంద్ర చారి, వంగ రవీందర్ రెడ్డి, కాటం మధు, మండల భాస్కర్, ప్రభాకర్, కనకరాజు, విష్ణు, బత్తుల అభినవ్ భాను, గూగులోత్ రాజు నాయక్, చారి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

డా.బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని తెలంగాణ మాలమహానాడు సీనియర్ నాయకులు దాతర్ పల్లి భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమిత్ షా కేంద్రమంత్రి పదవి హెూదాలో పార్లమెంటులో మాట్లాడటానికి కారణం అంబేద్కర్ అన్నారు. శాస్త్రీయ బద్దంగా చట్టాలు రూపొందించే అత్యున్నత భవనంలో మతం, దేవుళ్ళ గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పదవి నుంచి తొలిగించని లేనియెడల దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఇంద్రాల పరుశురాం, నాగపురి మహేష్, ఉల్లి హరిబాబు, బయాగం శ్రీకాంత్, తోకల నరేష్, ఉల్లి వెంకటేష్, కొడకండ్ల మధు, సైదుగాని రాధాకృష్ణ, బేతాళ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్

-మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



మున్సిపల్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, పర్మినెంట్ చేయాలని, కనిస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కదిలి వెళ్లారని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేస్తామని, జీతాలు పెంచుతామని అనేకమార్లు మభ్యపెట్టి మోసగించారనీ కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిందన్నారు. వాగ్దానం చేసి ఏడాది పూర్తవు తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పర్మినెంట్ చేసి, జీతాలు పెంచి సంక్రాంతికి కానుకగా ఇవ్వాలని లేని పక్షంలో సంక్రాంతి తర్వాత నిరవధిక సమ్మె చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ చలో హైదరాబాద్‌లో యూనియన్ నాయకులు గుర్రం నరసింహులు, డి .రాజయ్య, పాటి పద్మ, యాదయ్య, సిద్ధులు, పర్శరాములు, 200 మంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం, నైతిక విలువలను పెంచాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



విద్యార్థుల్లో పోటీ తత్వం, నైతిక విలువలు, సృజనాత్మకత తోపాటు క్రమశిక్షణను పెంపొందించాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శనివారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని మోడల్ స్కూల్‌లో మండల స్థాయి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు ఎంఈఓ రచ్చ కిష్టయ్య ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జె.భిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో పాల్గొని మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి క్విజ్ పోటీలు నిర్వహించడం అభినం దనీయమని కొనియాడారు. పోటీల్లో గెలుపొంది ప్రథమ బహుమతి గెల్చుకున్న జిల్లా పరిషత్ సెకండరీ గుర్జకుంట హై స్కూల్, ద్వితీయ బహుమతి సాధించిన జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్ అర్జున్ పట్లను, తృతీయ బహుమతిని సాధించిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు ముస్త్యాల, తాడూర్, ప్రోత్సాహక బహుమతి ఆకునూరు పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-నంగునూరు



ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలనే తాపత్రయంతో స్కూల్ డెవలప్ మెంట్ కమిటీ ముందుకు రావడం చాలా అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు సింగబట్టు రామరాజు అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూలు, ఐడి కార్డ్స్ , టై, బెల్టులను స్కూల్ డెవలప్ మెంట్ కమిటీ సహకారంతో సుమారు రూ.50 వేల విలువ గల మెటీరియల్స్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ స్పెషల్ ఆఫీసర్, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, పాలమాకుల కెనరా బ్యాంక్ మేనేజర్ రాజు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. రామరాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు స్కూల్ డెవలప్ మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అనేక వినూత్నమైన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం ముఖ్యఅతిథిలను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ భాగ్యశ్రీ, ఉపాధ్యాయ బృందం విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్, కవిత, నాగేశ్వర్, రజనీకాంత్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన డీఏఓ



నవతెలంగాణ-బెజ్జంకి: మండల పరిధిలోని పోతారం గ్రామంలో రైతులు సాగుచేసిన పత్తి పంటలను శనివారం డీఏఓ రాధిక ఆకస్మికంగా సందర్శించి ఏఓ సంతోష్‌తో కలిసి పరిశీలించారు. వరి పంట సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని డీఏఓ రాధిక సూచించారు.

రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ 58 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న ఆ సంఘం సీనియర్ నాయకులు. పీ కరెంటురావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేటలో జరిగిన సమావేశంలో ఎస్పీడీసీఎల్ సర్కిల్ కార్యవర్గం, ట్రాన్స్కో రీజినల్ కార్యవర్గం కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఎస్పీడీసీఎల్ సిద్దిపేట సర్కిల్ అధ్యక్షులుగా పరశురాములు, కార్యదర్శిగా కనకయ్య, ట్రాన్స్కో రీజినల్ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాస్, రీజనల్ కార్యదర్శిగా సింగం మహేందర్, కమిటీ సభ్యులుగా ఉదయ్, కర్నాకర్ రెడ్డి, గణేష్, ప్రసాద్, మహేష్, నవీన్, వెంకట్ రెడ్డి, ఖలీల్ తదితరులను ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, టీజీ ఎస్పీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా ఆహార దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని గట్ల మల్యాల ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంతో పాటు ఆహారోత్సవం నిర్వహించారు. విద్యార్థులు పోషక విలువలు కలిగిన వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు తల్లిదండ్రులు విద్యార్థులకు పరిశుభ్రమైన ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఆరోగ్యవంతంగా ఉండాలంటే చక్కటి ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావతో పాటు ప్రతిరోజు పోషక విలువలతో కూడిన మంచి ఆహారాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రాణి, తల్లిదండ్రులు రమేశ్, నర్సింలు, మహేందర్ , సంపత్, శ్రీనివాస్, రాజేశ్వరి, వాణి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల జరిగే పేరెంట్స్ టీచర్ సమావేశంలో భాగంగా తెలంగాణ ఆహార దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలు ఎదుగుతున్న దశలో పోషక విలువలతో కూడిన పౌష్టికాహారము అందించడం చాలా ముఖ్యమని, శరీరానికి పిండి పదార్థములు, మాంసకృతులు, క్రొవ్వులు, ఖనిజలవనాలు విటమిన్స్ అందించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు చిలుక వెంకటయ్య, కక్కెర్ల నాగం రాజు, మానుక శ్రీనివాస్, వంగ శ్రీనివాస్ రెడ్డి, ఇర్రి రాజిరెడ్డి, గొట్టిపర్తి భాస్కర్, నాగులపల్లి రాములు, నిమ్మ సురేందర్ రెడ్డి, పిడిశెట్టి నరేష్, వెగ్గలం సతీశ్ కుమార్, సుద్దాల రంజిత్ కుమార్, యామ రాజు కాంపెల్లి సమత, సందిటి సులోచన, రికార్డ్ అసిస్టెంట్ మల్లం సత్యనారాయణ, పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని బిజీ వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆహర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారము విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో "తెలంగాణ ఆహారోత్సవం" ఘనంగా చేసుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఆహార దినోత్సవంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు వివిధ రకాల పోషకాలు కలిగిన ఆహార పదార్థాలతో పౌష్టికాహారం తయారుచేసి పాఠశాలలో ప్రదర్శించి తీసుకువచ్చారు. అనంతరం వారి వారి ఆహారం గురించి వివరించారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం గురించి ప్రత్యేకంగా అవగహన కలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాళ్లవత్ బొద్దు నాయక్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం















నవతెలంగాణ-మర్కుక్

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా చేసుకుంటామని మర్కుక్ ఎంఈవో వెంకట రాములు అన్నారు. శనివారం మండలంలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలోజాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం పాఠశాల ప్రదానోపాధ్యాయులు వై.బాలకిషన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణిత సూత్రాలు, గణిత ప్రవచనాలు, సిద్ధాంతాలు, నంబర్ థీరమ్స్ మొదలైన గణిత సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం శ్రీనివాస రామానుజన్ పేర తపాల బిళ్లను విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, మాజీ ఎస్ఎంసీ చైర్మెన్ బాల్ రెడ్డి , ఉపాధ్యాయులు హారిక, సంతోష ,కృష్ణ, నవీన, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులున్నారు.

బెజ్జంకి: మండల కేంద్రంలోని ఆదర్శ, జూనియర్ కళాశాలలో సిబ్బంది అంతర్జాతీయ గణిత దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్ర శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సిబ్బంది ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అయా విద్యాలయాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

రాయపోల్: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడంతో మండల పరిధిలోని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించామని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించామన్నారు. రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల చేత తయారు చేయబడిన గణిత ప్రదర్శనలు, రంగవల్లులు తిలకించి విద్యార్థులను అభినందించారు. మెంతులతో ఏర్పాటు చేసిన రామానుజన్ చిత్రపటం ఆకట్టుకుందన్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదవాలని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, ఉపాధ్యాయులు యాదయ్య, రాజకుమార్, నరేంద్రారెడ్డి, మహేష్, మంజుల, నవీన్ కుమార్, శ్యాంసుందర్ శర్మ, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట : గణిత ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం విద్యార్థులను ప్రోత్సహించడం అవుతుందని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఆల్జీబ్రికల్ ఎక్స్పెరిమెంట్స్, ఇంటిజెర్స్, త్రిభుజాలు, వృత్తాలు, చతుర్భుజాల వర్కింగ్ మోడల్స్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత ప్రదర్శన ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం గొప్ప విషయమని ఉపాధ్యాయులను అభినందించారు. గణిత ప్రదర్శనశాలలో 100 మోడల్స్ ప్రదర్శించారని, మోడల్స్ అద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి, వంటకాల యొక్క నాణ్యతను గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నీలకంఠ మనోహర్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, ఉజ్వల, వెంకట్ నర్సింహారెడ్డి, అన్నపూర్ణ, కాత్యాయని, తదితరులు పాల్గొన్నారు.

తొగుట: చందాపూర్ పాఠశాలలో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఈ వేడుకల్లో వెంకట్రావు పేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నహిమ కౌసర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారితోపాటు టీఎంఎఫ్ తొగుట మండల అధ్యక్షులు బాలరాజు, గణిత దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన టీఎల్ఎం ను చూసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్, ఉపాధ్యాయ బృందం రాంబాబు, నగేష్, రాజలింగం, అరుణశ్రీ తదితరులున్నారు.

జగదేవపూర్: మండల కేంద్రంలోని ది మాస్టర్ మైండ్ స్కూల్ పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా " నేషనల్ మాథమాటిక్స్ డే " ను ఘనంగా నిర్వహించారు. గణితం యొక్క ప్రాముఖ్యత గురుంచి విద్యార్థులకు ఉపన్యాసం ద్వారా తెలియజేశారు. విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రాఘవేంద్ర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఇంచార్జి నర్సింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

చేర్యాల : చేర్యాల పట్టణంలోని ఓక్లే ఇంటర్నేషనల్ స్కూల్లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శనివారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేర్యాల ఎస్ఐ పీ.నీరేశ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు గణిత సబ్జెక్టుపై ఆసక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఎగ్జిబిట్లను ఎస్ఐ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు యాదగిరి, వైవి రావు, ప్రిన్సిపాల్ ప్రియాంక రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శివరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.